తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
03 ఏప్రిల్ 2026
పేజీలు : 12



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**




సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 2 (జనం సాక్షి) మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గ్రామసభ తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపిం చారు. వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరా లను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హుల దరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలోని 28 స్వయం సహాయక సంఘాలకు రూ.3.50 కోట్ల రుణాలు అందించగా, రూ.2.50 లక్షల వడ్డీ సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఎన్నో అమలు చేస్తున్నట్లు చెప్పారు. అల్మాయిపేట గ్రామంలోని సర్వే నం. 513లో కొత్త కాలనీ ఏర్పాటు చేస్తే రహదారులు, నీటి ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలు, ఇళ్ల నిర్మాణం వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, హైవే నుండి అల్మాయి పేట-కొన్యాల వరకు బీటీ రహదారి, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేస్తామని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే రెండు నెలల్లో 10 శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని, కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహ నిర్మాణానికి మంత్రి, కలెక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మిగతా లోపలి పేజీల్లో..

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్ నగర్, బ్యూరో ఏప్రిల్ 02 (జనం సాక్షి) : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగరంలోని గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పాత్ర అత్యంత విశిష్టమైందని పేర్కొన్నారు. నాటి దొరల అరాచకాలు, మొగలాయుల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని సామాన్య ప్రజల హక్కులను కాపాడిన గొప్ప యోధుడు ఆయన అని కొనియాడారు. పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, నాయకులు మైత్రి యాదయ్య, తెలుగు గూడెం ఆంజనేయులు, గ్యాస్ అంజి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మిగతా లోపలి పేజీల్లో..

# నేతన్న నెగ్గేలా...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 2 (జనం సాక్షి) భారతదేశంలో అతిపెద్ద రంగాలలో రెండవది చేనేత రంగమని చేనేత కార్మికులకు ప్రభుత్వం నేతన్న నెగ్గేల ఆర్థికంగా చర్యలు చేపట్టిందని అందులో భాగంగా నేతన్నకు భరోసాకింద 1కోటి రూపాయల చెక్కును చేనేత కార్మికులకు ఎమ్మెల్యే బండ్ల మోహన్ రెడ్డి గద్వాల జిల్లా కేంద్రంలోని మిగతా2లో

# రహదారులు మంజూరు చెయ్యండి

**- కేంద్ర మంత్రి గడ్కరిని కోరిన డికె అరుణ**



గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 2(జనం సాక్షి) గద్వాల కేంద్రంగా రెండు పెద్ద రహదారులను ఇవ్వాలని పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరితో భేటీ అయిన ఎంపీ డీకే అరుణ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంత అభివృద్ధికి కీలకమైన రెండు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల మంజూరు చేయాలన్నారు. ఎర్రవల్లి - గద్వాల్ - రాయచూర్ రహదారి 67 కి.మీకాగా, కొత్తకోట- గద్వాల్ - మంత్రాలయం రహదారి 90 కి.మీ వేస్తె, ఈ రోడ్లు తెలంగాణ, కర్ణాటక, మిగతా6లో



# ఆరోగ్యాన్ని కాపాడండి మహాప్రభో... !

**- ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఒక్కసారి కాలనీ వైపు చూడండి**

**- అంబేద్కర్ భవనం సాక్షిగా చెరువుల తలపిస్తున్న మురుగు నీరు**

వీపనగండ్ల, ఏప్రిల్ 3 (జనం సాక్షి ) వీపనగండ్ల మండల కేంద్రంలోని హరిజనవాడలో ఉన్న అంబేద్కర్ భవన్ కమ్యూనిటీ హాల్ దగ్గర మురుగు నీరు చేరి చెరువులా తలపిస్తున్న పట్టించుకునే ప్రజాప్రతినిధులు, అధికారులు లేరని కాలనీవాసులు బాధపడుతున్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ గత ఐదు ఆరు నెలల నుండి కొందరు గృహ అవసరాలకు వాడుతున్న నీళ్లు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డు పైన చేరి చెరువుల మారి దుర్గంధం వాసన వ్యాపిస్తుందని,అనారోగ్య బారిన పడే అవకాశం ఉందని ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు వెంటనే నివారణ చర్యలు చేపట్టి మా ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు.కొందరు కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీవాసుల సమన్వయ లోపంతో కొందరు కావాలని రోడ్డుపైన నీళ్లు వదులుతున్నారని అధికారులు కాలనీవాసులను సమన్వయ మిగతా2లో





## ఇతరుల ఫోటోతో ద్విచక్ర వాహనం రిజిస్ట్రేషన్

**- బాధితుడి ఫిర్యాదు**

గద్వాల టౌన్ ఏప్రిల్ 2 జనంసాక్షి
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ద్విచక్ర వాహనాన్ని అసలు యజమాని తెలియకుండా,ఇతర వ్యక్తి ఫోటోతో రిజిస్ట్రేషన్ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనపై బాధితుడు కృష్ణ బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదును స్వీకరించిన రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి,విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో డీటీవో కార్యాలయంలోని కొందరు సిబ్బంది ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేసు దర్యాప్తులో భాగంగా, డీటీవో అధికారి వెంకటేశ్వరరావుకు 94 బీఎన్ఎస్ఎస్ ప్రకారం నోటీసులు జారీ చేశారు. వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు,సమర్పించిన డాక్యుమెంట్లు, ఇందులో భాగస్వామ్యమైన సిబ్బంది వివరాలను సమర్పించాలని ఆదేశించారు.

## గ్రామ అభివృద్ధి ప్రణాళికా, అమలుపై గ్రామసభ



మల్దకల్ ఏప్రిల్ 2(జనంసాక్షి) మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికా,రూపకల్పన, అమలుపై చర్చించిముందుగా శుభ్రత,పరిశుభ్రత కింద సీసీ రోడ్డు,మురికి కాల్వలు నిర్మించడంతో పాటు మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు,తీర్మానం, చేశారు.పెద్దపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేస్తానని సర్పంచ్ శిరీష తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మేఘన,కార్యదర్శి వేణుగోపాల్,ఉపసర్పంచ్ లక్ష్మీనరసింహులు,వార్డు సభ్యులు,శివ,కిష్టన్న, సుజాత,పావని వెంకటేష్, అంజనమ్మ సవారీ, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు,ఆశావర్కర్లు గ్రామస్తులు,అశోక్,మద్దిలేటి, రంగస్వామి,అంజి, ప్రభాకర్, పంపయ్య,ఈశ్వర్,శ్రీశైలం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సభలలో ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్

గద్వాల టౌన్ ఏప్రిల్ 2 జనంసాక్షి
జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గద్వాల పట్టణంలో వార్డు సభ ఘనంగా జరిగింది.99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అదనపు కలెక్టర్ నర్సింగారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సభలు,పట్టణాల్లో వార్డు సభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తున్నామని,ప్రజల ఆశయాలను నెరవేర్చడం ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను పరిష్కరించడం ద్వారా పారదర్శక పాలన అందించడమే లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# నేతన్న నెగ్గేలా...



16వ వార్డు పర్యటనలో భాగంగా నేతన్న భరోసా పథకంలో భాగంగా చెక్కుల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కష్టాలను తెలుసుకొని నేతన్న నెగ్గేలా,అర్హులైన నేతన్నలకు జిఓ టాగ్ కలిగి ఉన్న ప్రతి ఒక్క నేతన్నకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం 6000 రూపాయలు అందజేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని,చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగుతుందని,రైతులకు ఏ విధంగా ప్రభుత్వం ఆదుకుంటుందో అదే విధంగా చేనేత కార్మికులను కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

గద్వాల ప్రాంతంలో చేనేత కార్మికులు చేనేత వృత్తి పై ఆధారపడి నివసించడం జరుగుతుందని గద్వాల ప్రాంతంలో చేనేత కార్మికులు నేయబడ్డా చీరలు ఎంతో ప్రసిద్ధి చెందిదో, గద్వాలకు పట్టు చీరకు మంచి ప్రాధాన్యత రాష్ట్రంలో నెలకొలన్నదని ,చేనేత కార్మికులను కాపాడుకునే విధంగా చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రపంచంలో ప్రసిద్ధిచెందే విధంగా నేత కార్మికులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగరావు,మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి,వైస్ చైర్మన్ శంకర్, మున్సిపల్ కమిషనర్,చేనేత కార్మికుల శాఖ అధికారి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి మరో మెట్టు..

**- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల టౌన్ ఏప్రిల్ 2 జనంసాక్షి
గురువారం గద్వాల పట్టణంలోని 16వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ప్రకృతి వనం పార్క్‌ను ప్రారంభించడంతో పాటు బస్తీ దవాఖాన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమాలు స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి.ముందుగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి పట్టణ ప్రకృతి వనాన్ని ప్రారంభించారు. ఈ పార్క్ ప్రజలకు విశ్రాంతి,ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే విధంగా రూపుదిద్దుకుంది.అనంతరం బస్తీ దవాఖాన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు మరింత వేగంగా కొనసాగుతాయని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని ప్రాజెక్టులు తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ దవాఖాన పూర్తయిన తరువాత స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి,జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి,కౌన్సిలర్లు, స్థానిక నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక కలపకుండా సీసీ రోడ్లు.. ?

**– రసా భాసగా గొంగ్లూర్ గ్రామ సభ**



పుల్కల్, ఏప్రిల్ 2( జనం సాక్షి) మండలంలోని గొంగ్లూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది.గత వారం కింద గ్రామంలో వేసిన సీ సీ రోడ్ లో ఇసుక కలపకుండా సిమెంట్ కంకర డస్ట్ తో రోడ్లు వేశారని పల్లె కిష్టయ్య గ్రామసభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అది పరిశీలించి బిల్లులు ఆపాలని, అలాగే గత డిసెంబర్ లో కొత్తగా పంచాయతీ పాలకవర్గం ఏర్పడిన నుంచి పంచాయతీకి ఎన్ని సార్లు నిధులు వచ్చినయి, ఎన్ని లక్షలు వచ్చినయి ఆ డబ్బులు ఎందుకోసం ఖర్చుచేసిర్రు అన్ని వివరాలతో గ్రామస్థులందరికి తెలియజేయాలని చెప్పడం జరిగింది. అలాగే పాత బకాయిలు,పెండింగ్ బిల్లుల వివరాలు తెలియజేయాలని పల్లె కిష్టయ్య అన్నారు. పంచాయతీ కార్యదర్శి వాహెదలి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ రాంచంద్రారెడ్డి నాయకులు రామకృష్ణారెడ్డి, పల్లె చంద్ర కిరణ్, పుట్టి కిష్టయ్య,రమేష్ గౌడ్, కృష్ణ, చాగలేటి రాజు, బేగరి భూమయ్య,సున్నపు రాములు, బేగరి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డిపల్లిలో సీసీ రోడ్లు ప్రారంభం



మహమ్మదాబాద్,ఏప్రిల్ 2 జనంసాక్షి : అభివృద్ధి కోసం ఎంతైనా కృషి చేస్తా అని వెంకట్ రెడ్డిపల్లి సర్పంచ్,కుమ్మరి రామకృష్ణ అన్నారు. మండలంలోని వెంకట్ రెడ్డిపల్లి గ్రామంలో గురువారం నాడు ఎన్ఆర్‌జిఎస్, నిధులతో,సుమారు పదిలక్షల తో,సిసిరోడ్ల పనులను ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టి సిసిరోడ్లు, వీధిలైట్లు,డ్రైనేజీలు,తాగునీరు, వసతులను ఏర్పాటు చేశామన్నారు. గ్రామ ప్రజలంతా కలిసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.గ్రామంలో ఏ సమస్యలు ఉన్న నాదృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే గ్రామస్తులతో చర్చించి,పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాము అని వెంకట్ రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్,కుమ్మరి రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చందన శేఖర్,మాజీ సర్పంచ్ రాములు,రిటైర్డ్ ఆర్మీ తిరుపతిరెడ్డి.శేఖర్ రెడ్డి,జైపాల్ రెడ్డి, వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడండి మహాప్రభో... !

పరుస్తూ డ్రైనేజీ కాలువలను నిర్మించాలని అన్నారు.మహనీయుల మాసమైన ఏప్రిల్ లో అంబేద్కర్ భవనం ముందర సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించడానికి వీలు లేకుండా ఉన్నదని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బాధపడుతున్నారు. చెరువుల తలపిస్తున్న ఈ మురుగు నీరులో పందులు, కుక్కలు చల్లదనానికి ఇక్కడే ఉంటూ భయంకరమైన చెడు వాసన వస్తుందని కాలనీవాసులు బాధపడుతున్నారు. ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టుగా పట్టించుకోకపోవడంతో మా ఆరోగ్యాలు అనారోగ్య బారిన పడుతున్నామని ముఖ్యంగా చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల ఆందోళన చెందుతున్నామని అన్నారు.ఈ సమస్య పైన కాలనీవాసులతో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల రాముడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన కాలనీవాసుల మధ్య సమన్వయం లేకపోవడంతో, అవగాహన లేమితో ఎవరికివారు తమ ఇంట్లో వాడుతున్న నీళ్లను చిన్న పిల్లకాల్వలతో రోడ్డుపై వదులుతున్నారు.ప్రభుత్వ అధికారులు కాలనీవాసులతో సమన్వయపరిచి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కొందరు కాలనీవాసులు అనుకుంటున్నారు.









# చేర్యాల పాత నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలి

## - చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ డిమాండ్



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 02 : చేర్యాల పాత నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని అందుకోసం ప్రజలు ఉద్యమాలకు సన్నద్ధం కావాలని చేర్యాల పాత నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ నూతన కన్వీనర్ కాటం సంజీవయ్య, కోకన్వినర్ బొమ్మగాని అంజయ్య గౌడ్‌లు అన్నారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. చేర్యాల ప్రాంతం నిజాం రజాకార్లకు దేశ్ ముఖ్ దొరలకు వ్యతిరేకంగా పోరాటాలకు పుటిగడ్డ అన్నారు. ఒకప్పుడు తాలూకా కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రంగా ఉండి ఈ ప్రాంతం నుండి అనేకమంది ఎమ్మెల్యేలుగా మంత్రులుగా కేంద్ర మంత్రులుగా, జిల్లా పరిషత్ చైర్మన్ లు గా ప్రాతినిధ్యం వహించినటువంటి చరిత్ర ఉందన్నారు. దురదృష్టశాత్తు నియోజకవర్గాన్ని కోల్పోవడంతో ఈ ప్రాంతం పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయి నేడు వెలవేల బోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి చేర్యాలకు పూర్వవైభం రావాలంటే 261 చేర్యాల పాత నియోజకవర్గ పునరుద్ధరణ సాధించడానికి ఈ ప్రాంతీయ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ప్రజలు ఉద్యమంలో కలిసి వచ్చి నియోజకవర్గాన్ని సాధించుకోవాలని కోరారు. త్వరలో 4 మండలాల కమిటీని నియమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో చేర్యాల పాత నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, మల్లిగారి యాదయ్య, బొమ్మగోని అంజయ్య గౌడ్, పాల లక్ష్మీనారాయణ, ఈరి భూమయ్య, సుద్దాల లక్ష్మణ్, గూడ రాజిరెడ్డి, నంగి కనకయ్య, మల్లిగారి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి మృతి పట్ల గ్రామసభ సంతాపం

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 02 : చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కడుదూరి కీర్తన (17) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె మృతి పట్ల ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్మురవి, గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు కలిసి గురువారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద జరిగిన గ్రామ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో పంచాయతీ కార్యదర్శి ఎండి కరీం, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మీ, సూర అనిత, జూపల్లి కార్తీక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి హైమద్, భూమని భాస్కర్, గణపురం బాలనరసమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్యలక్ష్మి, స్వర్గం రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ప్రభయాత్ర



మిడ్జిల్. ఏప్రిల్ 2 (జనం సాక్షి) : మండలంలోని బిజెపి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా ప్రభయాత్ర నిర్వహించారు. యాత్రలో వివిధ గ్రామాలలో పార్టీలకతీతంగా హనుమాన్ ప్రభయాత్రలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. మున్నానూర్. నుండి యాత్ర ప్రారంభించి వాడియల్. మిడ్జిల్. బోయిన్పల్లి. ఊర్ల లో ర్యాలీ నిర్వహించి. ఊరుకొండ మండలం ఊరుకొండ పేట పబ్బతి ఆంజనే యస్వామి దేవస్థానం ఆవరణలో ముగుస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి అన్నారు.




## డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరగాళ్ల వల..

సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)
డిజిటల్ అరెస్టులు ఉండదని, డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ నేరగాళ్లు పన్నిన వల.అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదు అని..ఏ పోలీసు అధికారి నేరుగా వీడియో కాల్స్ చేయరు. వీడియో కాల్స్ చేసి, పోలీసులం అంటే నమ్మకండి.. సీనియర్ సిటిజన్స్‌కు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి అవగాహన కల్పించారు. గురువారం సంగారెడ్డి ఎంఆర్ఓ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్. వేణుగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్ గారు, ఆనంద్ కుమార్, చంద్ర ప్రభాకార్, విజయరావు గారు సైబర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు పరిష్కరించండి

### - అధికారులను నిలదీసిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్




తూప్రాన్ ఏప్రిల్ 02 (జనం సాక్షి):
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్‌లో ప్రజాప్రాణాలిక 99 రోజుల్లో భాగంగా అధికారులు పాల్గొన్నారు. మున్సిపల్ హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ వేదాంత్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా టి పి ఓ పావని రావు మేనేజర్ శ్రీకాంత్ వార్డు సమస్యల గురించి కౌన్సిలర్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ వార్డులోని అనేక సమస్యలు ఉన్నాయని దానికి ప్రజలు సహకారం కూడా ఉండాలని శానిటైజర్ 100% ఉండాలని అలాగే మన వార్డ్ యొక్క పరిశుభ్రత ఉంచుకోవాలని ప్లాస్టిక్ అనేది నిషేధించాలని అలాగే అధికారులకు ఇందిరమ్మ ఇళ్ల గురించి పించన్ల గురించి సూచించారు కొత్త పింఛన్లకు అప్లికేషన్ పెట్టుకోవాలని గతంలో అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకు మంజూరయ్యాఅని కొన్ని పెండింగ్లో ఉన్నాయని అవి కూడా పరిష్కరించే విధంగా అధికారులకు అడుగుతానని తెలిపారు అలాగే వార్డులోని కొన్ని సమస్యలు ఉన్నాయని వర్షాకాలము ఇళ్లలోకి నీళ్లు వస్తాయని మ్యానువలు రిపేరు ఉన్నాయని దానికి ముందు చర్యలుగా తీసుకోవాలని అధికారులకు తెలిపారు .రోడ్డు వేసి రెండు నెలలు గడుస్తున్న స్పీడు బ్రేకులు వేయలేదని అధికారులను నిలదీశారు. వచ్చే ఎజెండా లో వేసవికాలంలో భాగంగా బోరు వెయ్యాలని కొన్ని వీధి దీపాలు రిపేర్ లో ఉన్నాయని కొన్ని కొత్తవి ప్రతిపాదించారు. టిపిఓ పావని మాట్లాడుతూ వార్డులోని సమస్యలు పరిష్కరించుకునే విధంగా మీ వార్డు కౌన్సిలర్ గారి దృష్టికి తీసుకురావాలని అలాగే ఇంటి పన్ను కూడా 100% టాక్స్ పే చెయ్యాలని అప్పుడే మన వార్డు అభివృద్ధి అవుతుందని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ప్రభుత్వ పథకాలు ఇంద్రమ్మ ఇల్లు కొత్త పింఛన్లు రేషన్ కార్డులు అటువంటి పథకాలు అందరు వినియోగించుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడండి : ఆర్టీసీ డిఎం సునీత



అయిజ జనం సాక్షి : అయిజ మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంను సందర్శించిన ఆర్టీసీ డిఎం సునీత. సిబ్బంది నిబంధనల మేరకు పనిచేయాలని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రయాణికుల సౌకర్యం కొరకు సమయానుకూలంగా బస్సులను నడపాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రయాణికులు తమ గమ్యస్థానానికి సురక్షితంగా చేరాలని, ప్రయాణికులు ఎప్పుడు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయాలని సూచించారు. ప్రైవేట్ జీపులు ఆశ్రయించి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని, మీ గమ్యస్థానాలకు సురక్షితంగా వెళ్ళండి, ఆర్టీసీ అభ్యున్నతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సందర్భంగా డిఎం తెలిపారు.

## బిజెపిలోకి కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు

ఖిల్లా ఘనపురం,2, ఏప్రిల్,జనం సాక్షి
ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని పలు గ్రామాల నుండి దాదాపు వంద మంది కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గురువారం స్థానిక భాజాపా పార్టీ మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ భాజాపా ప్రధాన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ సమక్షంలో బి ఆర్ ఎస్ నాయకులు షాపూర్ మాజీ సర్పంచ్ బాలా ఆంజనేయులు గౌడ్ అప్పరెడ్డిపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్ వీరితో పాటు దాదాపు వంద మంది బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమం లో వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ , రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బుడ్డన్న , పురుషోత్తం రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు ఘనపూర్ అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, ఎస్. టి. మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి దశరథ్ ,నాయకులు భద్రయ్య, సామల రమేష్ ,బెస్త నర్సిములు తదితరులు పాల్గొన్నారు.





## రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు



మక్తల్, ఏప్రిల్ 02 (జనంసాక్షి)
నారాయణపేట జిల్లా పౌరసరఫరాల శాఖ డిఎం సైదులు, డీఎస్ఓ బాలరాజు ఎన్ఫోర్స్మెంట్ డిటి ఆనంద్ మక్తల్ పట్టణంలోని అన్ని రేషన్ షాపులను తనిఖీ చేశారు. లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో భాగంగా వేసవి కారణంగా టెంటు ఏర్పాటు చేయడం వారికి మంచినీటి సౌకర్యం కల్పించడం వంటి అవసరాలను పరిశీలించారు. రేషన్ షాపులో పంపిణీలో లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించి పారదర్శక పంపిణీకి కావలసిన సలహాలు సూచనలు స్వీకరించారు. రేషన్ డీలర్షిప్ ఆథరైజేషన్ స్టాక్ పొజిషన్ వచ్చిన సరుకులు రోజు వారు పంపిణీ గురించి రికార్డులు పరిశీలించారు.

# ఘనంగా ప్రజా పాలన - పట్టణ ప్రగతి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 2 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన -- పట్టణ ప్రగతి 99 రోజుల పాలనలో భాగంగా 22వ వార్డులోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో 6, 22, 23వ వార్డులకు, 18వ వార్డు సంబంధించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక వార్డ్ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, స్థానిక మౌలిక సదుపాయాలపై చర్చించారు. కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి అంశాలపై ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించారు. మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, కౌన్సిలర్స్ శ్రీనివాసులు, మాధవి రాజు, చంద్రకళ శ్రీనివాసులు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మండలంలో...**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. మండలంలో నాయకులు, మహిళలు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

**అమరచింత మండల పరిధిలో...** సింగంపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆశా కార్యకర్తలు గ్రామ ఉపసర్పంచ్ నారాయణ వార్డ్ మెంబర్లు గ్రామ మాజీ సర్పంచ్ సత్తన్న మాజీ సర్పంచ్ సుజాత రాఘవేందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రేమ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**అడ్డాకుల మండల కేంద్రంలో** గ్రామస్థాయి అభివృద్ధి ప్రాధాన్యత ప్రజల భాగస్వామ్యం ప్రభుత్వ పథకాల అమలు పై రైతు వేదికలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొక్కలపల్లి దశరథ రెడ్డి, ఎంపీడీవో సద్గుణ, మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫోటో లేకపోవడం బాధాకరం
తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రజిని రవీందర్ గౌడ్.
తూప్రాన్ ఏప్రిల్ 2 (జనం సాక్షి):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ఫోటో లేకపోవడం ప్రోటోకాల్ లేకపోవడం బాధగా ఉందని ఇందిరమ్మ ఇల్లు వృద్ధాప్య పెన్షన్లు పార్టీలకతీతంగా కేటాయించాలని, సానిటేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతున్నట్లు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీంద్ర గౌడ్ తెలిపారు. తూప్రాన్‌లో ఒకటో వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. షారుక్ సత్తర్ శ్రీనివాస చారి ప్రవీణ్ వినోద్ తదితరులు పాల్గొ న్నారు.

**మల్దకల్ మండల పరిధిలో**
అమరవాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసర్పంచ్ తుమ్ కృష్ణారెడ్డి అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. స్పెషలాఫీసర్ బషీర్, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, మాజీ ఎంపిటిసి పెద్ద గోపాల్ రెడ్డి,ఉపసర్పంచ్ డబ్బా రంగన్న,ఏఈ ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధికి "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"

**- నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్**

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 02,(జనంసాక్షి)
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ ప్రజా పాలన గ్రామసభకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను తెలుసుకుని ప్రణాళికలురూపొందించడం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, మండల స్థాయి అధికారులు, తర్నికల్ గ్రామ సర్పంచ్ చెన్రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి,ఉపసర్పంచ్, గ్రామ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

**కోహెడ గ్రామాన్ని అభివృద్ధిలో నిలబెడుతా**

**- సర్పంచ్ బందెల సుజాత - బాలకిషన్**



కోహెడ ఏప్రిల్ 02 (జనంసాక్షి): కోహెడ మేజర్ గ్రామాన్ని అభివృద్ధిలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ బందెల సుజాత - బాలకిషన్ అన్నారు. మండలంలోనే మేజర్ గ్రామ పంచాయతీ అయినా కోహెడలో ప్రధాన సమస్యలు, తాగునీరు, మురికి కాలువలు సమస్యలపై కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామ సభ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సహాయ సహాకారం ఉంటే అన్ని పనులను వెను వెంటనే పూర్తి చేసుకోవచ్చని అన్నారు. తహసీల్దార్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రజలు ముందుగా అవగాహన తో మెలిగి సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు సహకరించుకొని గ్రామ అభివృద్ధిలో సహకరించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ కందాల వెంకటేష్, వివిధ వార్డుల వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఫలాలను అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి**

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 2 జనంసాక్షి
అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చి అభివృద్ధి ఫలాలను అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చి అభివృద్ధి ఫలాలను అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రూ. 480 కోట్లతో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి గోపాల్, ఉప సర్పంచ్ రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

**- దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



చిన్న చింత కుంట ఏప్రిల్, 2 (జనం సాక్షి) పేదల కళ్లలో ఆనందం చూడాలని ఆకాంక్ష తో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా చిన్న చింత కుంట మండలం ఉంద్యాల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చెందిన గ్రామ సభకు శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలే కాకుండా మేనిఫెస్టోలో ఇవ్వని ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి, ఆశీర్వదించండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు,మహిళల సంక్షేమం కు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా పథకాల లబ్ది తో కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని,మహాలక్ష్మి ద్వారా ఆర్.టి.సి.ఉచిత బసు సౌకర్యం మహిళలకు ఎంతో ఉపయోగం అని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారు ఇంకా ప్రారంభించని వారు గ్రౌండింగ్ చేసుకోవాలని సూచించారు.పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పథకం,ఇందిరమ్మ కుటుంబ బీమా లాంటి కొత్త పథకాలు కూడా ప్రారంభిస్తున్నట్లు









తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.సభ అనంతరం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు కార్య క్రమంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.ఓ రాంరెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,సర్పంచ్ ఆంజనేయులు, దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, తదితరులు పాల్గొన్నారు.

**సీఎం రేవంత్ నేతృత్వంలో గ్రామాల అభివృద్ధి**

**- ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి**



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 02 : ముఖ్యమంత్రి రేవంత్ నేతృతంలో రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతుందని సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరు సర్పంచ్ కొమ్మురవి అన్నారు. 99రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభకు సర్పంచ్ అధ్యక్షతన వహించి మాట్లాడారు.గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి కరిమోద్దీన్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మీ, సూర అనిత, జూపల్లి కార్తీక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి హైమద్, భూమని భాస్కర్, గణపురం బాలనరసమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్యలక్ష్మి, స్వర్గం రాజేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**



కృష్ణ, ఏప్రిల్ 2 (జనం సాక్షి): గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించి, అభివృద్ధికి కృషి చేయాలని కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ సర్పంచ్ గజ్జి శాంతమ్మ అధికారులను కోరారు. గురువారం ప్రజాపాలనలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై పలు తీర్మానాలు చేశారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ అర్ తాయప్ప, పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి,,వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, గ్రామస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విఓఏ ,ఏఈఓ, ఏఈ అపరెటర్, లైన్ మాన్లు, పాల్గొన్నారు.

**నంగునూరు మండలం వ్యాప్తంగా**
నంగునూర్, ఏప్రిల్ 2 (జనం సాక్ష,)
నంగునూరు మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన, స్పెషల్ నోడల్ ఆఫీసర్స్ సమక్షంలో గ్రామసభ లు నిర్వహించారు. తిమ్మాయపల్లి గ్రామంలో సర్పంచ్ రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించి గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, విడతలవారీగా ఇందిరమ్మ ఇల్లు వస్తాయని నోడల్ ఆఫీసర్ సౌమ్య తెలిపారు. రాజగోపాల్ పేట గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో మహబూబ్ అలీ మాట్లాడారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి






నంగునూరు మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు



ఖిల్లాలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 2 జనంసాక్షి

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శవంతమైనదని ఆయన చూపిన అడుగుజాడల్లో నడవాలని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.గురువారం జిల్లా బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి. ఒ. సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్య నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.

**బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి**

మహబూబ్ నగర్, బ్యూరో ఏప్రిల్ 02(జనం సాక్షి) : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పద్మావతీ కాలనీ గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పాపన్న గౌడ్ నివాళులర్పించిన కలెక్టర్ ఆనంద్ కుమార్ గౌడ్, సంజీవ్ ముదిరాజ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.





ఘనంగా నివాళులర్పించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, ఏప్రిల్ 2 (జనం సాక్షి)

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుదని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమానికి మంత్రి హాజరైనారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు జిల్లా కలెక్టర్ మాధురి, అదన జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్ పాల్గొన్నారు.

**ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు**



గద్వాల టౌన్ ఏప్రిల్ 2 జనంసాక్షి

గురువారం జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా గౌడ్ సంఘం ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ గౌడ్,సంగం సీనియర్ నాయకులు అచ్చన్న గౌడ్,కిషోర్ గౌడ్,గొర్లఖాన్ దొడ్డి వెంకటన్న గౌడ్,బిసి వెల్ఫేర్ అధికారి రాములు గౌడ్,గద్వాల జిల్లా గౌడ్ సంఘం నాయకులు,జిల్లా ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి బహుజనులందరికీ ఆదర్శనీయం

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 02 ( జనం సాక్షి)

సర్దార్ సర్వాయి పాపన్న 316 వర్ధంతి సందర్భంగా గురువారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా అడిషనల్ కలెక్టర్ పాండు బీసీ వెల్ఫేర్ అధికారి, జగదీష్, డీఎస్పీ సత్తి గౌడ్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ వనిత సంతోష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం గౌడ్





ఉపాధ్యక్షులు సంగమేష్ గౌడ్, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, కులవ్యక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, యువజన సంఘాల నాయకులు వేణు రజక సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి, మొగల్ పాలకుల పన్నులకు వ్యతిరేకంగా సబండ వర్గాలను ఐక్యం చేసిపోరాడి బహుజన రాజ్యాన్ని స్థాపించి గోల్కొండ కోటను ఏలిన మొట్టమొదటి తెలుగు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, మల్ల గౌడ్ రాములు గౌడ్ హనుమంత్ గౌడ్ స్వామి గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ పాపన్న వర్ధంతి సభలో కళాకారులకు ఘన సన్మానం గౌడ సంఘం జిల్లా నాయకుడు బండారు శ్రీనివాస్ గౌడ్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 2 జనంసాక్షి

బహుజన చక్రవర్తి, తెలంగాణ చత్రపతి శివాజీ, గోల్కొండ కోట పైన బహుజన జెండా ఎగరవేసిన బహుజన వీరుడు నాసగౌని సర్దార్ సర్వాయి పాపన్న, ఆత్మ బలిధాన్ 316వ వర్ధంతి వేడుకల సందర్భంగా వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో, సర్దార్ పాపన్న చేసిన కృషిని పోరాటాలను ఆటపాటలు కళారూపాలతో అందర్నీ ఆకర్షించే విధంగా వనపర్తి, కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, తో పాటు మరికొంతమంది కళాకారులు అద్భుతమైన కళారూపాలను పాటల ద్వారా అందరిని ఆకట్టుకునే విధంగా వర్ధంతి వేడుకల్లో ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు బండా శ్రీనివాస్ గౌడ్ తో పాటు గీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు రామస్వామి గౌడ్ ,గౌడ సంఘం నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, గీతా పారిశ్రామిక సంఘం నాయకుడు సురేష్ గౌడ్, కృపానందం గౌడ్, బి,నరేందర్ గౌడ్ తో పాటు మరికొంతమంది గౌడ సంఘం నాయకులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్ మాదిగతో పాటు అధికార ప్రతినిధి శరబంధం, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారి, గౌడ సంఘం నాయకులు ఇతర బహుజన కులాలకు చెందిన అనేకమంది పాల్గొన్నారు.







## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నార్సింగి, ఏప్రిల్ 02 జనం సాక్షి

నార్సింగి మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన రాచపల్లి లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల కార్పోరేట్ వైద్యం పొందలేక పేదరికంతో దీనావస్థలో అనారోగ్యంతో అవస్థ పడుతున్న లక్ష్మణ్ పరిస్థితిని గ్రామ మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రోహిత్ రావు బాధితుడు లక్ష్మణ్ కు ఉన్నత చికిత్స పొందడానికి ముందస్తుగా 1,25,000/ ఎల్వ్ సి చెక్కును ప్రభుత్వం ద్వారా మంజూరు చేశారు. గురువారం ఉదయం నార్సింగి మండల కాంగ్రెస్ నాయకులు బాధితుడు లక్ష్మణ్ ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నార్సింగి మండల కాంగ్రెస్ యూత్ నాయకులు రాయిని భానుప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తూచ తప్పకుండా అమలు చేస్తోందని అలాగే ఇటీవల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్యులకు లబ్ది చేకూరే విధంగా అన్ని ఉన్నాయని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామ్ భరత్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తాళ్ల స్వప్న వెంకట్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజవెల్లి నర్సింలు, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయిని భానుప్రసాద్, పసులోటి మోతీలాల్, అలాగే వార్డు సభ్యులు శివ్వాల లక్ష్మి, చెప్యాల నవనీత వెంకటేశం, నాయకులు చిన్నకృష్ణ గౌడ్, పోతన్ శ్రీనివాస్, కందరి చిన్న బాబు, జయరాములు గౌడ్, రాచపల్లి మైసయ్య తదితరులు పాల్గొన్నారు. ఉన్నత చికిత్స పొందడానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యేకు సహకరించిన నాయకులకు లక్ష్మణ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి, ఒకరికి గాయాలు

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 02 : చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద టీవీఎస్ ఎక్సల్- మక్కల లోడు తో సిద్దిపేట వైపు వెళ్తున్న లారీ ఢీ కొనగా ఆకునూర్ గ్రామానికి చెందిన కడుదూరి కీర్తన ఆమె తాత బాలయ్యకు గాయాలైన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. తీవ్ర గాయాలైన ఇంటర్ చదువుతున్న విద్యార్థి కీర్తన (17)ను హుటాహుటిన అంబులెన్స్ లో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆకునూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తండ్రి బుచ్చిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్, ఎస్సై గూడ అపూర్వ రెడ్డి తెలిపారు.



## నిరుపేద కుటుంబానికి అండగా మాజీ జడ్పీటీసి రాజశేఖర్ రెడ్డి

జనం సాక్షి అడ్డాకుల: మండలం పెద్దమునగాల్ చేడ్ గ్రామానికి చెందిన చిట్యాల బాబు కుటుంబానికి జీవనోపాధి కల్పించేందుకు మాజీ జడ్పీటీసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి తన సొంత ఖర్చులతో కిరాణా (డబ్బా) షాప్ నిర్మించి అందజేశారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి షాప్‌ను ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ చిట్టిబాబు, మాజీ ఎంపిటిసి అంజనేయులు సాగర్, ఖాజా గోరి, వేణుగోపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, , రఘువీర్, ఎం. రాజు, బొడ్డు రమేష్, వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా గ్రామసభలు



మహమ్మదాబాద్ ఏప్రిల్ 2 జనం సాక్షి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సందర్భంగా,మండలంలోని నంచర్ల,దేశయపల్లి, మొకర్లబాద్, మహ్మదాబాద్, గాధిర్యాల్,వెంకటరెడ్డిపల్లి,ధర్మపురం,ముందలి తండా,చౌదర్పల్లి, మంగంపేట్ ఆయా గ్రామాలలో గురువారం నాడు సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శిలు మండల అధికారులతో,కలిసి గ్రామ సభ నిర్వహించారు.గ్రామాలలో జరుగుతున్న,సిసి రోడ్లు, డ్రైనేజ్,త్రాగునీళ్ల,వీధిలైట్ల లాంటి అభివృద్ధి పనుల గురించి తెలుపుకున్నారు.ముఖ్యంగా ఎండాకాలంలో గ్రామాలలో గ్రామస్తులు తాగడానికి నీళ్లకోత రాకుండా చూసుకోవాలని, సర్పంచులకు అధికారులు తెలిపారు. ముందలితండా సర్పంచ్ అంజనాయక్ ముందలి తండా గ్రామ సర్పంచి,అంజనాయక్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలందరూ స్వద్దినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు తెలిపారు.

## జీడిపల్లిలో గ్రామసభ

కల్వకుర్తిరూరల్, ఏప్రిల్ 02,(జనంసాక్షి):-99 ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో గ్రామ పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో "గ్రామ సభ" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కుంబర్తి రామకృష్ణ రఘు,మాజీ వార్డు సభ్యులు కోట్ల రాములు,ఈ శేఖర్, ఈ సంపత్ రెడ్డి ఎండి సాదిక్,కే రామస్వామి కె రాములు,ఎల్ గణేష్ చారి, మంగ ఆంజనేయులు,శేఖర్ రెడ్డి,పోచయ్య,జగన్,యాదయ్య, మంగ భాస్కర్,ఎం భాస్కర్,సందీప్, కుంబర్తి జగదీశ్వర్,సంపత్ రెడ్డి,ప్రవీణ్,గ్రామ మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించండి

సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 02 : అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లేఖ రాశారు. ఉమ్మడి రంగల్ జిల్లాలోని చేర్యాల, మద్దూరు, కొమురవెళ్ళి, ధూల్మిట్ట మండలాలతో చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు గత 10 సంవత్సరాల నుంచి జేఏసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నూతన మండలాలు ఏర్పాటు చేసిన సందర్భంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు కలిగి ఉన్నప్పటికీ చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయలేదు. శాసనసభఎన్నికల సందర్భంగా జనగామలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తమరు చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి దాదాపు 35 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సివస్తుంది. అసెంబ్లీ నియోజకవర్గం జనగామ, ఎంపీ భువనగిరి, జిల్లా కేంద్రం సిద్దిపేట ఇలా వివిధ ప్రాంతాలకు అశాస్త్రీయంగా విడదీయడంతో ఈ ప్రాంత ప్రజలు పనుల కోసం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చేర్యాల ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేర్యాల, మద్దూరు, కొమురవెళ్ళి, దూళిమిట్ట మండలాలను కలుపుకొని చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాల్సిందిగా సీపీఐ పార్టీ పక్షాన తమరిని ప్రత్యేకంగా కోరుతున్నామని పేర్కొన్నారు.



చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్ష ఆవశ్యకతను గుర్తించిన సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లినందుకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, చేర్యాల మండల సమితి, జేఏసీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## 8న నాగర్ కర్నూల్ లో ఉచిత కంటి చికిత్స శిబిరం



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 2 (జనంసాక్షి): జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లో గల శోభ ఆప్టికల్ లో ఈనెల 8న బుధవారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటిఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

## అధికారిక కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ భర్త హల్చల్



పుల్కల్, ఏప్రిల్ 2 ( జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలో అధికారులు గ్రామసభలను నిర్వహించారు.ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఆయా గ్రామాల్లో అధికారులు గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలను నిర్వహించి గ్రామ ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఇది లా ఉండగా మండల కేంద్రం పుల్కల్ నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ చిరంజి లావణ్య భర్త కృష్ణారెడ్డి హల్చల్ చేశారు. అధికారులతో సమానంగా స్టేజిపై కూర్చున్నారు. అసలు ఏ హోదా ఉందని సర్పంచ్ భర్త కృష్ణారెడ్డి అక్కడ కూర్చున్నారని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తహసిల్దార్ కృష్ణ అక్కడే ఉన్నాడు.గ్రామసభలో స్టేజిపై ఎవరు ఎక్కడ కూర్చోవాలా కూడా తెలియదా, అధికారిక కార్యక్రమంలో తాహసిల్దార్ పక్కనే సర్పంచ్ భర్త కృష్ణ రెడ్డి కూర్చోవడం ఏమిటని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారిక కార్యక్రమాల్లో కూడా సర్పంచ్ భర్త పెత్తనం ఏంటి అంటూ ప్రజలు గుసగుసలాడారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామంటూనే వారిని చైతన్య పరచడం ఏమిటో కానీ వారి విధుల్లో సైతం వారిని కొనసాగించడం లేదు.ప్రతిసారి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళా సర్పంచులకు బదులు వారి భర్తలే రాజ్యమేలుతుండటం గమనహర్వం. హోంగార్డుగా విధులు నిర్వహించే కృష్ణారెడ్డి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు వాపోయారు.

## యువకుడుపై కేసు నమోదు

మల్దకల్ ఏప్రిల్ 2(జనంసాక్షి) మండల పరిధిలోనిశేషంపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ అనే యువకుడు క్రికెట్ బెట్టింగ్ కు బానిసయి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ హోటళ్లకు,పెట్రోల్ బంకులకు అక్కడి లోకల్ పోలీసుల పేర్లు చెప్పి ఫోన్ పే ద్వారా డబ్బులు వేయించుకొని వాళ్లని మోసం చేస్తూ అట్టి డబ్బును క్రికెట్ బెట్టింగ్ కు ఉపయోగిస్తున్నాడని పోలీసులు తెలిపారు. పోలీసులు అతన్ని విచారించి యువకుడు పై కేసు నమోదు చేసినట్లుమల్దకల్ ఎస్సై కే శ్రీహరి తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



నారాయణపేట ఏప్రిల్ 2(జనం సాక్షి):గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని నారాయణపేట మండలం చిన్న జట్రం గ్రామ సర్పంచ్ నడిమింటి జ్యోతి నాగేష్ అధికారులను కోరారు. గురువారం ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై పలు తీర్మానాలు చేశారు. ప్రత్యేక అధికారి సరోజమ్మ,కార్యదర్శి సుజాత,ఉప సర్పంచ్ ఎస్.రమేష్,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రహదారులు మంజూరు చెయ్యండి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతాయని, పర్యాటకం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తా యని బీచుపల్లి ఆ మంత్రాలయం వంటి పుణ్యక్షేత్రాలకు సులభ ప్రయాణం సాగుతుందని,15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మద్దతు తెలిపారని, వ్యవసాయ పరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతలో ఈ రెండు, గ్రీన్ ఫీల్డ్ రహదారులు ఎంతో అవసరమని డికె అరుణ కేంద్ర మంత్రికి తెలియజేస్తూ వెంటనే వాటికి ఆమోదం ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేశారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అమలు

### దొరేపల్లి గ్రామ సభలో కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 2(జనం సాక్షి):అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ది చేకూరుస్తామని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలోని మద్దూరు మండలం దొరేపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన గ్రామసభ కు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు గ్రామస భలో ముఖ్యమంత్రి సందేశం వినిపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లాడి నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వం అన్ని సేవలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్ శ్రీను, డిపివో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ మహేష్, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



ఖిల్లా ఘనపురం, 2, ఏప్రిల్, (జనం సాక్షి ): ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని స్థానిక కుమ్మరి విధి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో గురువారం హనుమాన్ జయంతి సందర్బంగా ఆలయం లో ప్రత్యేక పూజలు, అభిషేకలు నిర్వహించారు.

**ఆంజనేయస్వామి అందరిని చల్లగా చూడాలి**



తూప్రాన్ ఏప్రిల్ 2 (జనం సాక్షి): ఆంజనేయ స్వామి అందరిని చల్లగా చూడాలని ఆయురా రోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో దీవించాలని కోరుకుంటు న్నానని గజ్వేల్ బిఆర్ ఎస్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా తూప్రాన్ పెద్ద చెరువు కట్ట వద్ద గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్, కమిషనర్ గణేష్ రెడ్డి, కౌన్సిలర్ లు నారాయణ గుప్తా జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

**హనుమజ్జయంతి వేడుకల్లో వంటేరు ప్రతాప్ రెడ్డి**



తూప్రాన్ ఏప్రిల్ 2 (జనం సాక్షి): గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వంటేరు ప్రతాపరెడ్డి కూచారం గ్రామంలో జరుగుతున్న శ్రీ హనుమజ్జయంతి వేడుకల్లో శివ్వంపేట, తూప్రాన్ మాజీ ఎంపిపిలు కల్లూరి హరికృష్ణ, గుమ్మడి శ్రీనివాస్, తూప్రాన్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘుపతి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, జయరాం, కూచారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, వీరేష్ గౌడ్, అర్కల రమేష్, ప్రశాంత్ గౌడ్ తదితరులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు జక్కిడి ఇంద్ర సేనారెడ్డి, మాజీ సర్పంచ్ నాయిని లక్ష్మీ నర్సింలు గౌడ్ వేద పండితులు దైవజ్ఞ కొదుమగుళ్ళ వేణు గోపాల చార్యులు, ప్రతాప్ రెడ్డిని శాలువాలతో సన్మానం చేసారు.

**ఘనంగా హనుమాన్ శోభయాత్ర**



పుల్కల్, ఏప్రిల్ 2 ( జనం సాక్షి) : హనుమాన్ జయంతి పురస్కరించుకొని గురువారం యువకులు భారీ ఎత్తున హనుమంతుని శోభాయాత్ర నిర్వహించారు. హనుమంతుని భారి విగ్రహం తో యువకులు జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు.యువకులు కోలాటం ఆడుతూ, భక్తి పాటలతో ఊరేగించారు. మండల కేంద్రంలో ప్రారంభమైన శోభాయాత్ర కోర్పోల్‌లో ముగించారు.



**భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి శోభాయాత్ర**

ఊర్కొండ ఏప్రిల్ 02, ( జనం సాక్షి ) ;
మండలంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తిశ్రద్ధల తో హనుమాన్ జయంతి వేడుకలు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ప్రసిద్ధిగాంచిన ఊరుకొండపేట అంజన్న శోభాయాత్ర (హనుమాన్ శోభాయాత్ర) అత్యంత వైభవంగా ప్రారంభించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి జెండా ఊపి స్వామి వారి శోభాయాత్ర ప్రారంభించారు. ఆలయ అర్చకులు, దత్తాత్రేయ శర్మ, మాజీ ఆలయ ఛైర్మెన్, పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**బలం,శక్తి, ధైర్యాన్నికి చిహ్నాం హనుమంతుడు**
**– మాజీ మంత్రి సింగిరెడ్డీ నిరంజన్ రెడ్డి**



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 2 జనంసాక్షి
బలం,శక్తి, ధైర్యాన్నికి చిహ్నాం హనుమంతుని జీవితమని, ఆంజనేయ స్వామి స్ఫూర్తి మనిషి మనుగడకు మార్గదర్శకమని, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గోపాల్ పేట మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా హిందువాహిని ర్యాలీలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొని కోదండ రామాలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరంజన్ రెడ్డి వెంట కర్రోళ. భాస్కర్,బి.బాలరాజు,మన్న నాయక్,రాజేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

**వివాహ మహోత్సవంలో**
**మాజీ డిప్యూటీ సి.ఎం, మాజీ మంత్రి**



పెద్దమందడి మండలం దొడగుంటపల్లి జరిగిన,బిఆర్ఎస్ యువనాయకులు పానుగంటి.సురేష్ అఖిల, వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరైన మాజీ డిప్యూటీ సి.ఎం తాటికొండ.రాజయ్య,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, నూతన దంపతులకు,అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ విలువలు, పరస్పర గౌరవం మరియు ప్రేమతో జీవితాన్ని ముందుకు నడిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, స్థానిక నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో తెలియజేశారు.





**నారాయణపేట ఏప్రిల్ 2(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం జట్టీ హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాల సందర్భంగా ఉదయం ఆలయంపై కాషా య ధ్వజారోహణం చేశారు. కాగా స్వామి వారి అనుగ్రహంతో సంతానం కలిగిన భార్యా భర్తలు తమకు కలిగిన సంతానం చిన్నారులకు స్వామి వారి ఆలయం ముందు బంగారం(బెల్లం)తో నాణేలతో,లడ్డు తో తులాభారం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఉత్సవాల్లో జరిపే హోమంలో కూర్చుని సంతానం కలగాలని మొక్కుకున్న భార్య భర్తలు వచ్చే ఉత్సవాల నాటికి స్వామివారి అనుగ్రహంతో సంతానం కలుగుతుందన్న విశ్వాసం స్వామివారి భక్తులకు ఉంది. ఈ సారి అలా సంతానం కలిగిన 63 మంది చిన్నారులకు స్వామి వారి ముందు తులాభారం వేసి మొక్కులు తీర్చుకున్నారు.

**ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**



**నర్సాపూర్ :** హనుమాన్ జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో చెరువు కట్ట వద్ద ఉన్న హనుమాన్ దేవాలయం నుండి చిన్నచింతకుంట సమీపంలోని శ్రీ జల హనుమాన్ ఆలయం వరకు ఘనంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజిరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల తో కలిసి శోభాయాత్రలో శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందామని వారు అన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ భక్తుల భక్తి శ్రద్ధలతో, యువతలో కనిపించిన ఉత్సాహం విశేషంగా నిలిచయని వారు పేర్కొన్నారు హనుమాన్ జయంతి పండుగ మనకు భక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో ఐక్యతను పెంపొందించేలా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..



రామచంద్రపురం,ఏప్రిల్ 2 (జనం సాక్షి ): హనుమాన్ జయంతి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఓల్డ్ రామచంద్రాపురంలోని హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ ర్యాలీని ఘనంగా ప్రారంభించారు. ముందుగా హనుమాన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం భక్తులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. యువత హనుమాన్ స్వామి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ కృష్ణ కాంత్, సంపత్, జానీ, రామ్ శంకర్, రవి తేజ, నవీన్ గౌడ్, నాగరాజు గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ర్యాలీకి విజయవంతం చేశారు

**మల్లన్న ఆలయంలో హోమం**


మెదక్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)
మెదక్ మండలంలోని మంబో జిపల్లి కోయగుట్ట మల్లన్న స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా హోమం ఘనంగా నిర్వహించారు. ఈ హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని ప్రార్థించారు. పూజారులు వేద మంత్రోచ్ఛారణల మధ్య హోమ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తి మయంగా మారింది. హోమంలో పాల్గొన్న భక్తులు తమ కోరికలు నెరవేరాలని ప్రార్థనలు చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అర్చనలు, హారతులు నిర్వహించి తీర్థప్రసాదం పంపిణీ చేశారు. భక్తుల కోసం తగిన ఏర్పాట్లు చేసి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసింది. ఈ సందర్భంగా భక్తులు మల్లన్న స్వామి కృప అందరికీ కలగాలని ఆకాంక్షించారు.

## పట్టణ అభివృద్ధే లక్ష్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్



జనం సాక్షి ఏప్రిల్ 2 నర్సాపూర్
పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని ఆమె అన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నర్సాపూర్ పట్టణంలో గురువారం వార్డు సభలు నిర్వహించడం జరిగింది ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు ప్రజలందరికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన లో ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందేలా తన వంతు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డ్ లు పింఛన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వార్డ్ అభివృద్ధికి కృషికి తోడ్పడుతామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గత 15 సంవత్సరాల నుండి వేసవిలో మూడు నెలల పాటు రెడ్డి సేవాసమితి చలివేంద్రాన్ని నిర్వహిస్తోంది. ఈ చలివేంద్రానికి నీటిని ఏ. దయాకర్ రెడ్డి ఉచితంగా ఇస్తున్నారు. వారికి మరియు ధన సహాయము చేసిన రెడ్డి సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో తాలూకా అధ్యక్షులు లింగారెడ్డి, జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు నారాయణరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి. భగవంతు రెడ్డి, బాలచంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి. ఏ నారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఇందుమతి, యశోద, రాఘవరెడ్డి. సత్యనారాయణ రెడ్డి. పాండురంగారెడ్డి, ఆదిరెడ్డి, సాయిరెడ్డి మొదలగు రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బాధ్యత ఏడా?

విద్యాశాఖలో షోకాజ్‌ల కలకలం

విద్యాలయాలకు విధిగా హాజరుకండి

76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 2 (జనం సాక్షి)జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్. ఆర్.ఎస (ఫేస్ రికగ్నైజ్ సిస్టం) హాజరు విధానం సక్రమంగా నిర్వహించకపోవడం వలన 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ హాజరు నమోదుపై సమగ్రంగా పరిశీలించగా, పలుచోట్ల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఎఫ్. ఆర్.ఎస యాప్లో హాజరు సక్రమంగా నమోదు చేయకపోవడం గమనించారు. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ జిల్లా పరిధిలోని 61 పాఠశాలలకు చెందిన 76 మంది బోధన మరియు బోధనేతర సిబ్బందిపై చర్యలు తీసుకుంటూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. సంబంధిత సిబ్బంది తమ సంజాయిషీని మూడు రోజుల లోపు సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలను కచ్చితంగా పాటించడంతో పాటు, ప్రతి రోజూ ఎఫ్.ఆర్.ఎస ద్వారా హాజరును తప్పనిసరిగా సమయానికి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

## టీబీ రహిత మండలంగా మార్చాలి : మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్

వీపనగండ్ల, ఏప్రిల్ 2 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ఆరోగ్య శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ మండల కేంద్రాన్ని టీబీ రహిత మండలంగా మార్చాలని అన్నారు.గ్రామంలో ప్రజలకు చెస్ట్ ఎక్సే ద్వారా టీబీ పరీక్షలు నిర్వహించారు.టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. ప్రజలకు టీబీ నివారణ జాగ్రత్తలు వివరించారు. ఎండల తీవ్రత దృష్ట్యా వృద్ధులు, చిన్నపిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు రాముడు, ఉపసర్పంచ్ తడకల రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఎం ఎల్ హెచ్ పి వైద్యులు కరుణశ్రీ, హెల్త్ ఎడ్యుకేటర్, ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 2 (జనంసాక్షి): మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడికి పోవాలనుకున్నా మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. తెలంగాణ ఉద్యమం లో ఆర్టీసీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఉచిత ప్రయాణం చేసిన మహిళల డబ్బు ప్రభుత్వమే చెల్లించి ఆర్టీసీ కి జీవం పోసిందని స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా లో ఇప్పటివరకు 8.98 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించిందని వెల్లడించారు. దీంతో నారాయణ పేట జిల్లా మహిళలు రోజుకు 41.79 లక్షలు ఆదా చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం డబ్బు చెల్లించడం ద్వారా ఆర్టీసీ ని బతికించుకో గలిగామన్నారు. ప్రతిపక్షాలు ఉచిత బస్సు పై అవహేళన గా మాట్లాడుతున్నాయని ఇది సరైన పద్దతి కాదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు చాలా డబ్బు ఆదా చేసుకున్నారని మంత్రి తెలియజేశారు. నిజం గడప దాటక ముందే అబద్దం ఊరు తిరిగి వస్తుందని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, ఆర్టీఏ మెంబెర్ గోపాల్ రెడ్డి, డీటీఓ, డిపో మేనేజర్, స్థానిక కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# పాలెం డిగ్రీ కళాశాల అధ్యాపకుడు గుడేలి రమేశ్‌కు డాక్టరేట్





బిజినేపల్లి జనం సాక్షి ఏప్రిల్ 2.
బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తున్న గుడేలి రమేశ్‌కు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ (పి.హెచ్.డి) పట్టా లభించింది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూర్ మండల కేంద్రంలో సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన రమేశ్ తన కృషి, పట్టుదలతో ఉన్నత విద్యలో అత్యున్నత స్థాయిని చేరుకోవడం స్థానికంగా ఆనందాన్ని కలిగిస్తోంది.
కష్టాలను అధిగమించిన విద్యా ప్రయాణం
గుడేలి రమేశ్, గుడేలి ఆంజనేయులు--అంజనమ్మ దంపతుల కుమారుడు. చిన్ననాటి నుంచే కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనుల్లో సహకరిస్తూనే చదువును కొనసాగించారు. విద్యపై ఉన్న తపనతో అన్ని అడ్డంకులను అధిగమించి ముందుకు సాగారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యను బల్మూరులోనే పూర్తి చేసిన ఆయన, అనంతరం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఓరియంటల్ కళాశాలలో పిడిసి, బి.ఏ (ఎల్) చదివారు. చదువులో ప్రతిభ కనబరుస్తూ ప్రతి సంవత్సరం క్లాస్ ఫస్ట్ ర్యాంకులు సాధించి ధర్మనిధి పురస్కారాలను అందుకున్నారు.
ఉన్నత విద్యలో ప్రతిభాపాటవం
2011లో మహబూబ్‌నగర్‌లో టీపీటీ (తెలుగు పండిత శిక్షణ) పూర్తి చేసి అక్కడ కూడా అగ్రస్థానంలో నిలిచారు. అనంతరం సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మూడవ ర్యాంకు సాధించారు.2012--14 మధ్య ఎం.ఏ తెలుగు చదువుతున్న సమయంలోనే యుజిసి-నెట్ అర్హతను సాధించారు.
2017లో టి.ఎస్-సెట్, టెట్ పరీక్షల్లో కూడా ఉత్తీర్ణత సాధించారు. అనంతరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఎం.ఏ సంస్కృతం పూర్తి చేశారు.



పిహెచ్‌డీ ప్రవేశం నుండి పరిశోధన వరకు
2018లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన పిహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో విశ్వవిద్యాలయ స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించి తెలుగు విభాగంలో ప్రవేశం పొందారు."అనుముల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి జీవితం -- రచనలు పరిశీలన" అనే అంశంపై పరిశోధన చేసి తన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు ఆచార్య వెలుదండ నిత్యానందరావు మార్గదర్శకత్వం వహించారు.ఫిబ్రవరి 27న ఫైనల్ వైవా విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం, మార్చి 28న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనకు అధికారికంగా పిహెచ్‌డీ పట్టా ప్రకటించింది.
గురువుల మార్గదర్శకత్వమే విజయానికి మూలం
ఈ సందర్భంగా డా. గుడేలి రమేశ్ మాట్లాడుతూ, పాలెం ఓరియెంటల్ కళాశాలలో చేరిన తర్వాత గురువుల బోధన, మార్గదర్శకత్వం తన జీవితాన్ని పూర్తిగా మార్చిందని తెలిపారు.ప్రత్యేకంగా కట్టా రవికుమార్, డా. ఆలేటి మోహన్ రెడ్డి, కాశిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డా. బి. రామచంద్రయ్య వంటి గురువుల వద్ద శిష్యరికం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పారు. తల్లిదండ్రులు, గురువుల ఋణం ఎప్పటికీ తీర్చలేనిదని భావోద్వేగంగా తెలిపారు.
ప్రస్తుతం అధ్యాపకుడిగా సేవలు
ప్రస్తుతం తాను చదివిన పాలెం డిగ్రీ కళాశాలలోనే తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తూ విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని ప్రోత్సహిస్తున్నారు.
పండితుల అభినందనలు
ఈ విజయంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖాధ్యక్షులు ఆచార్య సాగి కమలాకరశర్మ, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య చింతకింది కాశీం, పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, డా. ఎస్. రఘు, డా. ఏ. విజయలక్ష్మి, పరీక్షకులు డా. కాకునూరి సూర్యనారాయణమూర్తి తదితరులు అభినందించారు. కొత్త అంశాన్ని ఎంచుకొని నాణ్యత కలిగిన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారని ప్రశంసించారు.
ప్రేరణగా నిలిచిన విజయగాథ
వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివి ఉన్నత విద్యలో డాక్టరేట్ స్థాయికి చేరుకున్న గుడేలి రమేశ్ విజయం అనేక మందికి ప్రేరణగా నిలుస్తోంది. స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మిత్రులు ఆయనను అభినందిస్తున్నారు.

పటాన్‌చెరులో ఉద్రిక్తతల మధ్య

# కాటా శ్రీనివాస్ గౌడ్ హౌస్ అరెస్ట్

రామచంద్రాపురం,ఏప్రిల్ 2(జనం సాక్షి)పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. పటాన్చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో ఉద్రిక్తతలు తలెత్తాయి. ఏం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలను గురువారం ఉదయం 11 గంటలకు బీరంగూడ శివాలయంలో నిరూపించాలని కాటా సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందని అంచనా వేసిన పోలీసులు ముందస్తు చర్యలకు దిగారు. కాటా నివాసం వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి, ఆయనను ఇంటి వద్దే నిర్బంధించారు. ఆయన కదలికలపై ఆంక్షలు విధిస్తూ పరిస్థితిని పర్యవేక్షించారు.
ఇదిలా ఉండగా, కాటా అనుచరులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకుని శివాలయానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరారు. అయితే అనుమతి నిరాకరించడంతో స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.
తరువాత కాటా శ్రీనివాస్ గౌడ్ శివాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. పోలీసులను తప్పించుకుని తన వాహనంలోకి ఎక్కేందుకు ప్రయత్నించిన ఆయనను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు.
శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కాటాను నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు బీరంగూడ శివాలయం పరిసరాల్లోనూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్--బీఆర్ఎస్ నాయకుల మధ్య ఆరోపణలు, ప్రతిఆరోపణలు కొనసాగుతుండటంతో రాజకీయ ఉద్రిక్తతలు



మరింత పెరిగే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# పథకాలు అందించేందుకు వార్డు, గ్రామ సభలు : మెదక్ ఎమ్మెల్యే

మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2 (జనం సాక్షి ): ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గురువారం మెదక్ పట్టణంలోని దయరా 16,17 వార్డుల్లో, వార్డు సభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు అనంతరం మెదక్ మండలం ముత్తాయి కోట, హవేలీ ఘనపూర్ మండలం నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ . ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు. తెలిపారు.
గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు.
ముస్సిపాలిటీలతోపాటు గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సీసీ రోడ్లు, కమ్యూనిటీ



హాల్స్ నిర్మించామని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థలను, సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ ,సన్న బియ్యం, తదితర పథకాలను 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇంకా చాలామంది అర్హులైన వారికి రేషన్ కార్డులు రావాల్సి ఉందని, వాటిని కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.
అంతకుముందు గ్రామలలో సర్పంచ్లు, మున్సిపాలి లలో మున్సిపల్ కమిషనర్లు అధ్యక్షతన గ్రామసభను,మున్సిపల్ వార్డు ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్, వార్డు మెంబర్లు ,గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్**

చౌటకూర్, ఏప్రిల్ 2 (జనం సాక్షి): శివంపేట గ్రామంలో గౌరవ శ్రీ కీర్తిశేషులు నత్తి పాపయ్య జ్ఞాపకార్థం శివంపేట్ బస్టాప్ వద్ద శివంపేట గ్రామ ఉపసర్పంచి నత్తి సందీప్ కుమార్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సందర్భంగా శివంపేట నేషనల్ హైవే 161 జాతీయ రహదారిపై ఉన్నందున బస్టాప్ వద్దకు ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య మల్లికార్జున గౌడ్, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ శివంపేట్



జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు, మండల ఎస్సీ సెల్ చైర్మన్ కోడూరి రామస్వామి, మండల బీసీ సెల్ కార్యదర్శి బడంపేట బాలరాజు గౌడ్, డబ్బిమల్లన్న ,వార్డ్ మెంబర్స్ కుమ్మరి ప్రవీణ్, మంగళ రమేష్, మాల మహేష్, కోడూరు శివప్రసాద్, బండిని శ్రీధర్, ప్రశాంత్, శివంపేట గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఎం.వి.రామన్ హైస్కూల్లో సమగ్ర విద్యా విజ్ఞాన ప్రదర్శన

**అమరచింత ఆత్మకూరు జనం సాక్షి :** మండల కేంద్రంలోని ఎమ్ వి రామన్ హై స్కూల్ నందు నిర్వహించిన సమగ్ర విద్య విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమానికి గురువారం మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ చిట్టెం రామ్మోహన్ రెడ్డి విచ్చేసి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించు డ్యాన్స్ దృశ్యాలను తిలకించి పాఠశాల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇంత పెద్ద పాఠశాలను సమర్థవంతంగా నిర్వహిస్తు న్నందుకు శ్రీధర్ గౌడ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తో పాటు పలువురికి సన్మానించారు. ఆత్మకూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం రవి కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, విశ్వ భారతి స్కూల్ డైరెక్టర్ బాలరాజు, మాజీ కోఆప్షన్ రియాజ్ అలీ, మాల నరేష్, శివ, భగవాన్, పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఖాజామైనుద్దీన్



వీపనగండ్ల, ఏప్రిల్ 3( జనం సాక్షి ) : వీపనగండ్ల మండల కేంద్రానికి నూతన తహసిల్దార్‌గా ఖాజా మైనుద్దీన్‌ను నియమించారు.గతంలో నాగర్ కర్నూల్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ బదిలీ పైన వీపనగండ్ల మండల కేంద్రానికి తహసీ ల్దారుగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఖాజా మైనీద్దీన్ మాట్లాడుతూ ప్రజలకు సేవ అందించడంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా విధులు నిర్వహిస్తామని అన్నారు.చట్టానికి లోబడి ప్రజా సమస్యలను తీర్చడానికి అన్నివేళ అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కురుమూర్తి, తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువుల పైన దృష్టి సారించాలి

మక్తల్, ఏప్రిల్ 02 (జనంసాక్షి) : మక్తల్ పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో గురువారం షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా షీ టీమ్ కానిస్టేబుల్ బాలరాజు, చేనప్ప లు మాట్లాడుతూ
సెల్‌ఫోన్ వినియోగించడం వల్ల కలిగే అనర్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల ఎదురయ్యే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి ఉన్నత చదువులపై దృష్టి సారించాలని సూచించారు. అమ్మాయిలు ఏదైనా వేధింపులకు గురైతే నిర్భయంగా షి టీమ్ పోలీసులకు 8713670398 కి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఉపాధ్యాయులు, షీ టీమ్ పోలీసులు జ్యోతి, కవిత విద్యార్థులు పాల్గొన్నారు.



## కర్రేవాని పల్లి శివారులో ఇళ్ల స్థలాన్ని గుర్తించాలని ఎమ్మార్వోకు వినతి



వెల్దండ ఏప్రిల్ 02 (జనంసాక్షి) : మండల పరిధిలోని కర్రేవాని పల్లి శివారులోనీ 19 సర్వే నంబర్ లో ఉన్న ఇళ్ళ స్థలాన్ని గుర్తించి తిమ్మి నోనీ పల్లి, రాచుర్ తండా గ్రామ పంచాయతీలకి ఇవ్వాలని గ్రామస్థులు ఎమ్మార్వో కార్తీక్ కుమార్ కు వినతి పత్రం అందజే శారు.గురువారం గ్రామ సభలో ఇళ్ల స్థలానికి సంబంధించిన భూమిని గ్రామ పంచాయతీల కి అప్పజెప్పలని తీర్మానం చేశా రు.వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి కిషన్ నాయక్ రమేష్,కిషన్,రమేష్ లు ఉన్నారు.

## వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మూడవత్ హరికిషన్ నాయక్



వెల్దండ ఏప్రిల్ 02 (జనంసాక్షి) : వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తీమ్మినోని పల్లి,రాచూర్ తాండ కు చెందిన మూడవత్ హరి కిషన్ నాయక్ నియమితుల య్యారు.గతంలో రాచూర్ ఎంపీటీసీగా హరికి షన్ నాయక్ తల్లి పనిచేశారు.ప్రస్తుతం హరికి షన్ భార్య తిమ్మినోని పల్లి సర్పంచ్ గా కొనసాగు తున్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నమ్మినబంటుగా హరికిషన్ నాయక్ రాజకీయా లలో కొనసాగుతున్నారు.మండలంలో ఎస్టీ జనా భా ఎక్కువగా ఉండటంతో ఎమ్మెల్యే ఎస్టీ లకు ఇవ్వాలనే ఆలోచనతో హరికిషన్ నాయక్ ను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా హరికిషన్ నా యక్ మాట్లాడుతూ..ఎమ్మె ల్యే కసిరెడ్డి నారా యణ రె డ్డి సహకారంతో కాం గ్రెస్ పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని అన్నా రు.ప్రభుత్వ పథ కాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడా నికి అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.

## కాలనీలో సమస్యలను పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల



కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 2,(జనంసాక్షి):- కల్వకుర్తి మున్సిపాలిటీలో ప్రజా పాలన పట్టణ ప్రగతి 99 రోజుల పాలనలో భాగంగా గురువారం 7వ వార్డు,18 వ వార్డు వార్డులలో సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్న చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ప్రజా పాలన పట్టణ ప్రగతి లో భాగంగా స్పెషల్ డ్రైవ్ కింద తీసుకున్న 25 మందిమున్సిపల్ సిబ్బందితో పనులను పరిష్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నజియా మక్బూల్,రమాకాంత్ రెడ్డి,చిత్తారి ఎల్లమ్మ శీను,మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, కేశవులు,శేఖర్,దున్న సురేష్,నవీన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుకు దరఖాస్తు .. లబ్ధిదారుల సంతోషం

### - గ్రామ సభలతో సందడి వాతావరణం

పాపన్నపేట, ఏప్రిల్ 2 (జనంసాక్షి) : ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలతో మండల వ్యాప్తంగా సందడి నెలకొంది. కొత్త రేషన్ కార్డు కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ సతీష్ కుమార్ సూచించారు. డిఎల్ పి వో సురేష్ బాబు,వైద్యాధికారి అన్వర్,ఆర్అండ్ బి ఏఈ రవి,కార్యదర్శి నయీమ్,సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## వైభవంగా ఉమా మహేశ్వర స్వామి వ్రతం

శ్రీశనేశ్వర స్వామి ప్రతిష్టించి నేటికీ 26 సంవత్సరాలు పూర్తి...
బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎస్.ఐ.శ్రీనివాస్ దంపతులు...



బిజినేపల్లి జనం సాక్షి ఏప్రిల్ 2
బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ జేష్ఠ మాత సమేత శనేశ్వర స్వామి పునః ప్రతిష్టించి నేటికీ 26 సంవత్సరాలు పూర్తయినట్లు శనేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి తెలిపారు. శ్రీశనీశ్వర దేవాలయ 26వ బ్రహ్మోత్సవాల ముగింపు గురువారం 3వ రోజు కార్యక్రమంలో మండల ఎస్.ఐ. శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. స్థానిక ఎస్సై శ్రీనివాసులు నిరోషా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పూర్ణాహుతి చేశారు.వడ్డేమాన్ గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బండ్ల ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.అనంతరం పాల్గొన్న భక్తులందరికీ వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదల పంపిణీ తో పాటు అన్నప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాలరావు,ప్రధాన అర్చకులు విశ్వనాథ శాస్త్రి, సర్పంచ్ సుగుణమ్మ,ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర చారి,అడ్వకేట్ వీర శేఖరా చారి,పుల్లయ్య,శ్రీకాంత్ రెడ్డి,గోపాల్ రెడ్డి,మధంశెట్టి నరేష్ శెట్టి,కేంచే రాజేష్, యాదయ్య,అర్చకులు ఉమామహేశ్వర్,శాంతి కుమార్,సాయిసృజన్, మల్లికర్జున్,హరికేశ్వర్,మధు శంకర్,వినయ్ భూషణ్, అభిరామ్,సుందరేశ్వర్ పాల్గొన్నారు.



## వార్డు సభల ద్వారా సమస్యల పరిష్కారం

### - కల్వకుర్తిమున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 2(జనంసాక్షి):-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మునిసిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లుమున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. మున్సిపాలిటీపరిధిలోని,2,3,7,8,9,10,12,13,16,17,18,20,21,22 వార్డులలో జరిగిన వార్డు సభలలో వైస్ చైర్పర్సన్,కౌన్సిలర్లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడమే కాకుండా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, గృహజ్యోతి తదితర పథకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కల్వకుర్తి పట్టణ అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్ లు కోడెల లలిత గణేష్ యాదవ్, చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాసులు, షేక్ ఎజాస్, గుర్రాల జ్యోతి, నరసింహ,పసుల లలిత, నాజియా మక్బుల్, చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి, మబ్బు రామరాజు, కొల్లూరు రాజేష్ కుమార్, పార్టీ నాయకులు వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం

మల్దకల్ ఏప్రిల్ 2(జనంసాక్షి) ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు రమేష్ చారి,మధుసూదనాచారి, రవిచారి,శశాంక దాస్,వాల్మీకి పూజారులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణాన్ని వేదమంత్రాలు చాలునల మధ్య నిర్వహించారు.కళ్యాణాన్ని జరిపించిన దాతలకు దేవాలయంతరఫున శేషవస్త్రం అందజేశారు.స్వామి వారికి వెండి కమల పుష్ప హారం వితరణహైదరాబాద్ కి చెందిన భక్తుడు బి పవన్ కుమార్ స్వామి వారికి 323 గ్రాముల వెండి కమల పుష్పహారాన్ని బహుకరించారు.ఆహారాన్ని ఆలయ అర్చకులు స్వామి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించిస్వామివారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి,సీతారాంరెడ్డి,చంద్రశేఖర రావు,బాబురావు,నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ 6వ వార్డు ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 2(జనం సాక్షి):నారాయణపేట జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధి లోని 6 వ వార్డు ఉప ఎన్నిక కు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను జారీ చేసిన ట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గత ఫిబ్రవరి 11 న రాష్ట్రవ్యాప్తంగా కార్పొరే షన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించింది. అయితే మక్తల్ మున్సిపాలిటీలోని 16 వార్డుల ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి అన్ని ఏర్పాట్లు చేయగా పోలింగ్ కంటే ముందు మక్తల్ పట్టణంలోని 6 వ వార్డుకు నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి ఆత్మ హత్య చేసుకోవడంతో ఫిబ్ర వరి 11 న. మక్తల్ మున్సిపా ల్టీలోని 15 వార్డులకు మాత్ర మే పోలింగ్ జరిగింది. 6వ వార్డు పోలింగ్ బిజెపి అభ్యర్థి మృతితో రద్దు అయింది. తాజాగా మక్తల్ పట్టణంలో ని 6వ వార్డు కౌన్సిలర్ ఎన్నిక కు ఎన్నికల సంఘం నోటిఫికే షన్ జారీ చేయడంతో గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ ఉప ఎన్నిక షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 2 నుంచి 6 వరకు బీజేపీ అభ్య ర్థి నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని, 7న నామి నేషన్ పరిశీలన, 8 న అప్పీ లు కు అవకాశం ఉంటుం దని, 9న నిర్ణయం ప్రకటించ డం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 10 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉప సంహర ణకు గడువు ఉందని మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల అధి కారి, స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ ఫణింద్రా రెడ్డి వెల్లడించారు. ఈ నెల 18 పోలింగ్, 20 న ఓట్ల లెక్కిం పు అదే రోజు ఫలితం వెల్ల డించడం జరుగుతుందనీ ఆయన తెలిపారు. ఏమైనా అనుకోని కారణాల తో 18న పోలింగ్ జరగక పోతే 19 న పోలింగ్, 20 న కౌంటింగ్ ఉంటుందని ఎన్నికల అధికా రి స్పష్టం చేశారు. కాగా గురువారం నుంచి పోలింగ్ జరిగే వరకు ఈ నెల 20 వరకు మక్తల్ పట్టణంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికా రి ప్రకటించారు.

## అక్షర భవిష్యత్తుకు అండగా... ఉపాధ్యాయుడు బాలకృష్ణ

**దివ్యాంగ విద్యార్థిని దత్తత**



నారాయణపేట ఏప్రిల్ 2(జనం సాక్షి) : నారాయణపేట జిల్లా జిల్లాలో దామరగిద్ద మండ లం అన్నాసాగర్ గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థిని అక్షర దీనస్థితిని చూసి చలిం చిన ఉపాధ్యాయుడు బాల కృష్ణ ఆమె విద్యా బాధ్య తలను స్వీకరిస్తూ దత్తత తీసుకున్నారు. పత్రికలలో అక్షర ఎదుర్కొంటున్న కష్టాల గురించి చదివిన ఆయన, వెంటనే స్పందించి ఆమెకు అండగా నిలవాలని నిర్ణయిం చుకున్నారు.గురువారం అన్నాసాగర్ గ్రామాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించిన బాలకృష్ణ, అక్షర తల్లిదండ్రులైన వెంకటమ్మ, హనుమంతును కలిసి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా అక్షర కాళ్లకు చెప్పులు తొడిగించి, స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, పెన్నులు అందజేశారు. అక్షర భవిష్యత్తులో ఎంతవరకు చదువుకోవాలని ఆశిస్తే అంతవరకు అయ్యే పూర్తి విద్యా ఖర్చులను తానే భరిస్తానని ప్రకటించారు. బాలకృష్ణ చేసిన ఈ గొప్ప కార్యానికి గుర్తింపుగా గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఉషనప్ప, ఉపాధ్యా యుడు ఆలీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, పంచాయతీ కార్యదర్శి బాలరాజ్ గౌడ్, వార్డు సభ్యులు వడ్ల పరబ్రహ్మం, భీములు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని బాలకృష్ణను అభినందిం చారు. ఒక విద్యార్థిని భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అన్నాసాగర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.



## పుర్మ కుటుంబ సభ్యుల దాతృత్వం

**- గ్రామానికి మూడు లక్షల వైకుంఠ రథం అందజేత**

బెజ్జంకి,ఏప్రిల్02,(జనం సాక్షి): మండల కేంద్రానికి చెందిన పుర్మ కుటుంబ సభ్యులు గ్రామ సేవలో భాగంగా సుమారు రూ.3 లక్షల వ్యయంతో వైకుంఠ రథాన్ని తయారు చేయించి గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్,ఎస్ఐ బి.సౌజన్య,ఉప సర్పంచ్ దుమాల మహేష్,వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో పంచాయతీకి అందజేశారు. ఈ వైకుంఠ రథం గ్రామ ప్రజలకు మాత్రమే కాకుండా పరిసర ప్రాం తాల వారికి కూడా ఉపయోగపడేలా అందుబాటులో ఉంచాలని పుర్మ కుటు ంబ సభ్యులు కోరారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినం దనీయమని గ్రామ సర్పంచ్, పుర్మ కుటుంబ సభ్యులను ప్రశంసించారు.

## నీటి విడుదల విషయంలో వ్యక్తిగతంగా ఎమ్మెల్యే విమర్శించలేదు



కొల్చారం మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా

కొల్చారం, ఏప్రిల్ 2, (జనం సాక్షి): సింగూర్ ప్రాజెక్టు నుండి ఘనాపూర్ ఆయకట్టుకు నీటి విడుదలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని ఎవరిని కూడా వ్యక్తిగతంగా మా ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి దూషించలేదని కొల్చారం మండల బి ఆర్ఎస్ పార్టీ రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే ఉద్యమాల్లో నుండి వచ్చిన పార్టీ ఎవరి బెదిరింపులకు ఎవరి హెచ్చరికలకు గాని భయపడే పార్టీ కాదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలని కొల్చారం మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా అన్నారు.

## ప్రజా సేవలకు నూతన దిశ... భరోసా కేంద్రం : జిల్లా ఎస్పీ



వనపర్తి బ్యూరో మార్చి 2 జనంసాక్షి

ప్రభుత్వ కార్యాలయాలు, తప్పనిసరిగా ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలోని అద్దె భవనంలో కొనసాగుతున్న భరోసా కేంద్రాన్ని డీఎస్పీ కార్యాలయం పక్కన ఉన్న ఎస్పై పాతనివాస భవనానికి, మార్చేందుకు చేపడుతున్న మరమ్మత్తు పనులను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,స్వయంగా భరోసా భవనం, మరమత్ పనులను పరిశీలించి, మరమ్మత్తులకు,అవసరమైన సదుపాయాల కల్పన, సిబ్బందికి అనుకూలమైన వాతావరణం వంటి అంశాలను ఎస్పీ సమీక్షించారు. భరోసా కేంద్రం కార్యకలాపాలు సమర్థవంతంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండదు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోనే నిర్వహించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన,పారదర్శకమైన సేవలు అందించగలుగుతామని భరోసా కేంద్రం వంటి ప్రజలకు నేరుగా సేవలందించే ముఖ్య కేంద్రాలు మరింత సౌకర్యవంతమైన, భద్రమైన వాతావరణంలో పనిచేయడం అత్యంత అవసరం.ఈ మార్పుతో సేవల నాణ్యత పెరగడమే కాకుండా, ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రతి సేవను బాధ్యతతో, సమర్థవంతంగా అందించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారుని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ, భరోస ఎస్పై, అంజద్, వనపర్తి పట్టణ 2వ ఎస్పై, శశిధర్, భరోసా కోఆర్డినేటర్, శిరీష తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలు మాత్రం శూన్యం

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతి కుమార్**



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 2 జనంసాక్షి

ఆరు లక్షల కోట్ల అప్పులు చేసిన, ఆరు గ్యారెంటీ ల అమలు మాత్రం శూన్యమని, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతి కుమార్ అన్నారు.బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఖిల్లా గణపురం మండలం షాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ నాయకులు బాలాంజనేయులు గౌడ్,అప్పిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్ ముదిరాజ్ ,కర్నే తండా గ్రామ కాంగ్రెస్ నాయకుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ నాయకత్వంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ సమక్షంలో భాజపా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 421 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రెండేళ్లలో ఆరు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల మయం చేశారని,గ్యారెంటీలను హామీలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను ప్రజలను పోలీసుల చేత అణచివేసే, ప్రయత్నం చేస్తుంటే ఎదురు తిరిగిన ప్రజలు నరేంద్ర మోడీ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని బలంగా విశ్వసిస్తూ ఖిల్లా ఘనపూర్ మండలం అప్పిరెడ్డిపల్లి షాపూర్ కర్నే తండా నుంచి పెద్ద ఎత్తున యువకులు బిజెపి పార్టీలో చేరడం, చూస్తున్నామని, రాబోయే రోజుల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి సరైన ప్రత్యామ్నాయమని భారతీయ జనతా పార్టీ అని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, కేతూరి బుడ్డన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ,పెద్దిరాజు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ ,ఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి దశరథం, చిలుక చెన్నయ్య, మాసయ్య ,రమేష్ ,వడ్డే ఈశ్వర్, కే రవి, ముదిరాజ్ వెంకటేష్ ,రామచంద్రయ్య ,వడ్డే ఈశ్వరయ్య ,మహేష్, బోయ కృష్ణయ్య, గొడుగు తిరుపతయ్య ,జంగం పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా గ్రామసభలు



**వెల్దుర్తి మండలంలో పథకాలపై నిలదీసిన గ్రామస్తులు**

వెల్దుర్తి ఏప్రిల్ 2 జనం సాక్షి: మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ లలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామసభలు వడివేడిగా జరిగాయి. అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, లబ్ధిదారుల పేర్లను గ్రామసభలో చదివే వినిపించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలు నాయకులకు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నూతనంగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకం వర్తింపజేయడం లేదని పలువురు గ్రామసభలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లులకు సంబంధించి రెండో విడత ఎప్పుడు మంజూరు అవుతాయని పలువురు నాయకులను అధికారులను అడిగారు. నూతన పెన్షన్లు కావాలని పలువురో అధికారుల దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తు చేసుకున్నారు. వెల్దుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించడం లేదని, రోగులపై ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని, వైద్యులు అందుబాటులో ఉండడం లేదని పలువురు వెల్దుర్తి గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలలో ఎక్కడైనా విద్యుత్ సమస్య ఏర్పడితే విద్యుత్ అధికారులు స్పందించడం లేదని పలువురు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**
**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య**



రాయికోడు, ఏప్రిల్ 3, (జనం సాక్షి) ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎరులేని కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కుసునూర్, అల్లాపూర్, గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలలో ఆయన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధాన్న పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, ఎంపీడీవో ఎంఏ షరీఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు రాజశేఖర్ గౌడ్, చరణ్ ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ అంజయ్య మాట్లాడారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మాజీ వైస్ చైర్మన్ మహంకాళి, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి,వైస్ చైర్మన్ భీమన్న,గృహ నిర్మాణ శాఖ విద్యుత్ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారానికి గ్రామసభలో సుదీర్ఘ చర్చ**

న్యాల్ కల్, ఏప్రిల్ 02, (జనం సాక్షి) : మంజీరా నది పరివాహక ప్రాంతం, ముంపు గ్రామమైన అమీరాబాద్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికై గ్రామస్తులు సుదీర్ఘంగా చర్చించారు. గురువారం 99 రోజుల "ప్రజా పాలన ప్రజా ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ విజయ అధ్యక్షతన గ్రామ సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ



కార్యదర్శి నరేష్, ఉప సర్పంచ్ శోభ, నాయకులు వైజ్యనాథ్, దత్త రెడ్డి, విజయ్, శరణప్ప, అంబదాస్, తదితరులు పాల్గొన్నారు.

**మర్పల్లిలో "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం.**

రేగోడ్,ఏప్రిల్02(జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి తెలంగాణ కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి నరసింహులు అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నాగలక్ష్మి,అధికారులు పాల్గొన్నారు.





# పంటల మార్పిడితోనే భూసారం రక్షణ

## జిల్లా ప్రత్యేక అధికారి ప్రేమ్ సింగ్

**జడ్చర్ల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జడ్చర్ల మండలంలోని మాచారం గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు మహబూబ్ నగర్ జిల్లా ప్రత్యేక అధికారి మరియు ఉద్యాన శాఖ డి.డి.ఎ. ప్రేమ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా పంటల మార్పిడి విధానాన్ని అవలంబించాలని, దీనివల్ల నేల సారం పెరగడమే కాకుండా తెగుళ్ల ఉధృతి తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ఉద్యానవన శాఖ ప్రధాన కార్యక్రమమైన పామాయిల్ సాగు విస్తరణ గురించి ప్రస్తావిస్తూ, తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలిక లాభాలను ఇచ్చే పామాయిల్ తోటల పెంపకంపై రైతులు ఆసక్తి చూపాలని కోరారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణలో నేల ఆరోగ్యం వంటి కొత్త పథకాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తమ భూముల్లో మట్టి పరీక్షలు చేయించుకుని, భూమి స్వభావాన్ని బట్టి అవసరమైన మోతాదులోనే ఎరువులు వాడాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. రైతు భరోసా పథకం అమలు తీరును వివరిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, సినీ ప్రముఖులకు డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలి

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** రాష్ట్రంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రజాప్రతినిధులు, సినీ రంగ ప్రముఖులు నైతిక బాధ్యత వహించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రతి 90 రోజులకు ఒకసారి వీరందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలని, దీనిపై మీడియా సంస్థలు ఆన్‌లైన్ పోల్స్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ఆయన కోరారు. తెలంగాణ ఎమ్మెల్యేగా తాను ప్రజాహితం కోరి మాట్లాడుతుంటే, సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని తక్కువ చేసి చూస్తే సహించేది లేదని, అవసరమైతే మరో ఉద్యమం వస్తుందని హెచ్చరించారు. శ్రీరామచంద్రుడే సీతాదేవికి అగ్నిపరీక్ష నిర్వహించినప్పుడు, సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన తాము పరీక్షలకు సిద్ధపడటంలో తప్పేముందని ప్రశ్నించారు. తప్పు చేయని వారు భయపడాల్సిన అవసరం లేదని, పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఈతకు వెళ్లి వ్యక్తి మృతి



**ఖిల్లా ఘనపురం, 2, ఏప్రిల్, (జనం సాక్షి ) :** ఖిల్లా ఘనపురం ఈత కు వెళ్తునాని చెప్పి వెళ్లిన వ్యక్తి బావిలో మృతి చెందిన సంఘటన మండల పరిధిలో ని మల్కాపురం లో చోటు చేసుకుంది వివరాలకు వెళితే మల్కాపురం గ్రామానికి చెందిన పిట్టల తిరుపతయ్య 44 అనే వ్యక్తి గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ సమావేశం లో కొద్ది సేపు ఉండి అక్కడే ఉన్న తన తమ్ముడు పిట్టల ఆంజనేయులు కు ప్రక్కన ఉన్న నక్క బావిలోకి ఈత వెళు న్నాను అని చెప్పి వెళ్ళాడు ఎంతకీ తిరిగి రాకపోవడంతో గ్రామస్తులు వెళ్లి చూడగా బావి ఒడ్డున గ్రీన్ రంగు టీషర్ట్, లుంగీ కనిపించాయి. వెంటనే స్పందించిన గ్రామస్థులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. మధ్యాహ్నం సుమారు 2:00 గంటలకు ఫైర్ సిబ్బంది చేరుకుని బావిలో శోధించి తిరుపతయ్యను బయటకు తీశారు, అప్పటికే ఆయన మృతి చెందార అని ఫైర్ సిబ్బంది నిర్ధారించారు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెంది ఉంటారని ఎలాంటి అనుమానం లేదని తిరుపతయ్య కుటుంబ సభ్యులు తెలిపారు సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు



**గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 2 (జనం సాక్షి) :** జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ హాజరు విధానం సక్రమంగా నిర్వహించకపోవడం వలన 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ హాజరు నమోదుపై సమగ్రంగా పరిశీలించగా, పలుచోట్ల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఎఫ్.ఆర్.ఎస్ యాప్‌లో హాజరు సక్రమంగా నమోదు చేయకపోవడం గమనించారు. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ జిల్లా పరిధిలోని 61 పాఠశాలలకు చెందిన 76 మంది బోధన, బోధనేతర సిబ్బందిపై చర్యలు తీసుకుంటూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. సంబంధిత సిబ్బంది తమ సంజాయిషీని మూడు రోజుల లోపు సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలను కచ్చితంగా పాటించడంతో పాటు, ప్రతి రోజూ ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరును తప్పనిసరిగా సమయానికి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

# వసురాం తాండలో ఘనంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం



**ఖిల్లా ఘనపురం, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురంమండల పరిధిలో ని వసురం తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం స్థానిక సర్పంచ్ మూడవత్ విజయ రవి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం సర్పంచ్ విజయ రవి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రం లో ఎన్నో మార్పులు వచ్చాయి అని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమనికి అవసరమాయ్యే పథకాలను ప్రవేశ పెట్టడం లో మన ప్రభుత్వం విజయం సాధించింది అని ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రైతు బందు తో పాటు రైతులకు ప్రతి ఎకరానికి బోనస్ డబ్బు లు ఇవ్వడం, గ్రామాలలో ఎక్కడ సీసీ రోడ్లు అవసరం ఉన్న



అక్కడ రాజి లేకుండా రోడ్లను మంజూరు చేసి పనులకు శ్రీకారం చూడుతుంది అని మరిన్నో పథకాలు ప్రజలకు అతి త్వరలోనే చేరువ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. అనంతరం దేవబండ తాండకు చెందిన పాత్ల వత్ తారి బాయి అకాల మరణం చెందినా విషయం తెలుసుకున్న సర్పంచ్ విజయ రవి నాయక్ మృతి చెందిన వారి కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపి తన వంతు గా 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కట్రావత్ శిరోలి, హనుమంత్ నాయక్,వార్డ్ మెంబర్ రాహుల్ నాయక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో మిన్నంటిన హనుమాన్ జయంతి వేడుకలు

## భక్తులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
## స్వయంగా ట్రాక్టర్ నడిపి, చిందులేసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి
## జై హనుమాన్.. జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన వీధులు



**జడ్చర్ల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగాయి. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఉత్సాహంగా సాగిన శోభాయాత్రలతో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి వేర్వేరుగా పాల్గొని భక్తులలో ఉత్సాహం నింపారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పట్టణంలోని పాత బజార్, నిమ్మాబాయి గడ్డ, కావేరమ్మ పేట హనుమాన్ దేవాలయాలను సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. నిమ్మాబాయి గడ్డలో ప్రారంభమైన శోభాయాత్రలో ఆయన కాలినడకన పాల్గొని భక్తులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. సమాజంలో ఐక్యత, ధార్మిక చింతన పెంపొందాలని ఆయన పిలుపునిచ్చారు.

**ట్రాక్టర్ నడిపి సందడి చేసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి:**

హనుమాన్ శోభాయాత్రలో మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బిఆర్ఎస్ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డితో కలిసి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి రెడ్డి పట్టణ ప్రజలతో కలిసి భారీ శోభాయాత్రలో పాల్గొన్న ఆయన, స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ భక్తుల మధ్యకు వెళ్లారు. యువత మరియు భక్తులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తూ అందరిలో



జోష్ నింపారు. జై హనుమాన్.. జై శ్రీరామ్ నినాదాల మధ్య సాగిన ఈ ర్యాలీ ఆధ్యాత్మికతను చాటిచెప్పింది.

**మారుమ్రోగిన పట్టణం:**

పట్టణంలోని ప్రధాన కూడళ్లన్నీ కాషాయ జెండాలతో నిండిపోయాయి. శోభాయాత్ర పొడవునా భక్తులు చేసిన భజనలు, ఆధ్యాత్మిక గీతాలతో జడ్చర్ల మార్మోగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు మరియు వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తుల సౌకర్యార్థం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వై. జయరాజ్ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శోభాయాత్ర భక్తులకు మంచినీరు, పండ్లను పంపిణీ చేశారు.

## రంగంపేట లో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక

### గ్రామ సర్పంచ్ అరిగే స్వర్ణలత విజయ్



**కొల్చారం, ఏప్రిల్ 2, (జనం సాక్షి):** గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల తీర్మానం మేరకే గ్రామ పంచాయతీ నిధులతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు అరిగే స్వర్ణలత విజయ్ అన్నారు. రంగంపేటలో గురువారం జరిగిన ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభ సందర్భంగాఆమె మాట్లాడుతూ గ్రామంలో చేస్తున్న ప్రతి పనికి సంబంధించి వెచ్చించిన ప్రతి రూపాయికి గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యుల తీర్మానం మేరకే నిధులు వెచ్చించినట్లు తెలిపారు. కావాలని కొంతమంది పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పంచాయతీ సమావేశంలో ఒప్పుకొని తీర్మానించిన తర్వాత తీర్మానించలేదని తెలుపడం సరికాదన్నారు. గత ఆరు నెలల కాలంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి శానిటైజేషన్ కార్యక్రమాలు వివరాలను సర్పంచ్ వివరించారు. గ్రామ సభలో కాంగ్రెస్ నాయకులు నిధులు అవకతవకలను ప్రశ్నించారు. వారు సభలకు సమాచారం లేకుండా సర్పంచ్ వార్డులలో తన వ్యక్తులతో పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. గతంలో అవినీతికి పాల్పడి నట్లు ఫిర్యాదులు రావడంతో తొలగించిన దశరథును తిరిగి కారోబారుగా నియమించి పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిటుకుల సురేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ఉసికే సుగుణమ్మ, శంకర్ ,నర్సింలు మేఘమాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబనికి ఏల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే




**మెదక్ ఏప్రిల్ 2 (జనం సాక్షి) :** ఇటీవల హవెలి ఘనపూర్ మండలం ముత్తాయికోట గ్రామానికి చెందిన గుండారం లచ్చగౌడ్ గారు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతూన్నాడు. ఈ విషయం తెలుసుకొని ముత్తాయికోట సర్పంచ్ గుండారం లచ్చా గౌడ్ ను కిరణ్ గౌడ్ పరామర్శించి చికిత్స కి అవసరం అయ్యే ఖర్చులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కలిశారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి రాజ (ఎల్ ఓ సి)గా 300000/- (మూడు లక్షల రూపాయల ) మంజూరు చేశారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లచ్చా గౌడ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రోహిత్ కు గ్రామ సర్పంచ్ శ్వేత మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చరిత్రను కాపాడుకోవడం మన బాధ్యత

### ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** కావేరమ్మపేటలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన గచ్చు బావిని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన యువకులతో కలిసి బావిలో ఈత కొట్టి అందరినీ ఉత్సాహపరిచారు. మన పూర్వీకుల కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఈ బావి పునరుద్ధరణకు నియోజకవర్గ నిధుల నుండి తక్షణమే 20 లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. బావికి పూర్వ వైభవం తెచ్చేందుకు ఎమ్మెల్యే తీసుకున్న ఈ చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## అదుపుతప్పిన ఆటో.. ఒకరు మృతి



**అమరచింత ఆత్మకూరు (జనంసాక్షి)** మండలం పిన్నించర్ల గ్రామానికి చెందిన తెలుగు గోవిందమ్మ అత్త తెలుగు పద్మ ఇరువురు కలిసి అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అంజాపాగా ప్రకాష్ ముగ్గురు కలిసి ఆత్మకూరు నుంచి పిన్నంచర్లకు వెళ్లే దారిలోన వీలు ముగ్గురు కలిసి మాట్లాడుకుంటూ వెళుతూ ఉండగా మార్గమధ్యలో ఆటో బోల్తాడ పడడంతో పిన్నంచర్ల గ్రామానికి చెందిన తెలుగు గోవిందమ్మ అక్కడికి అక్కడే మృతి చెందడం జరిగింది. అదేవిధంగా వాళ్ళ అత్తమ్మకు గాయాలు కావడంతో 108 కి కాల్ చేసి గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది చికిత్స పొందుతున్నారు ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శేరిపల్లిలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక వేలంపాట



**నార్సింగి ఏప్రిల్ 02 (జనంసాక్షి)** : నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన ఇసుక బహిరంగ వేలం పాట నిర్వహించారు. శేరిపల్లి ఎస్సీ కాలనీలో స్వాధీనం చేసుకున్న ఇసుక డంప్ కు తహసీల్దార్ గ్రేసీ బాయి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. మొత్తం నలుగురు సభ్యులు వేలంపాటలో పాల్గొన్నరు. ఈ వేలంలో 18 ట్రిప్పుల ట్రాక్టర్ ఇసుకకు గట్టి పోటీ నెలకొంది. చివరికి శేరిపల్లి గ్రామానికి చెందిన ఇండ్ల సిద్దిరాములు రూ. 35 వేల రూపాయలకు దక్కించుకున్నారు. వేలం పాట అనంతరం తహసీల్దార్ గ్రేస్ బాయి మాట్లాడుతూ ఇసుక తరలింపులో పారదర్శకత పాటించాలని అన్నారు. ప్రతి ట్రిప్పు కు సంబంధించిన ట్రాక్టర్ నంబరు ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఉదయం నుంచి సాయంత్రం 5 గం లోపు మాత్రమే ఇసుక రవాణా చేయాలని, నిర్దేశించిన సమయం లోపల ఇసుకను తరలించు కోవాలని స్పష్టం చేశారు. వేలం జరిగినప్పటి నుంచి ఇసుక డంప్ పూర్తి బాధ్యత కొనుగోలుదారుదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది శ్రీధర్, మేఘన, జిపిఓ నాగరాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



**గండీడ్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** హనుమాన్ జయంతి పురస్కరించుకొని,మండలంలోని,కొమిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం నాడు ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా,శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.గ్రామ యువకులు గ్రామ పెద్దలు అంత కలిసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి. మాలకాడి వెంకటయ్య,టైగర్ రవీందర్,సోషల్ మీడియా రాము,వార్డు సభ్యులు.గ్రామ యువకులు గ్రామ పెద్దలు ఆంజనేయ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట చుట్టూ శకటోత్సవం

### ఆకర్షణీయంగా మేకపోతుల బండి



**బెజ్జంకి (జనం సాక్షి):** మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అతి ముఖ్యమైన మొదటి ఆకర్షణీయమైన ఘట్టం శకటోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో పెద్ద సంఖ్యలో ఎద్దులతో అలంకరించిన శకటాలు (బండ్లు)గుట్ట చుట్టూ ఊరేగింపుగా తిరిగాయి.శకటాలకు రంగురంగుల అలంకరణలు చేసి,జాతరలో మేకపోతుల బండి ఆకర్షణీయంగా నిలిచింది,సంప్రదాయ వాతావరణంలో ఉత్సాహభరితంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,యువకులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.మహిళలు,పిల్లలు కూడా ఉత్సవాన్ని ఆసక్తిగా వీక్షించారు.ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది.భద్రతా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీఐ శ్రీను,ఎస్సై బోయిని సౌజన్య ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్ర ణతో పాటు ప్రజలు సురక్షితంగా ఉత్సవాన్ని ఆస్వాదించేలా చర్యలు చేపట్టారు. శకటోత్సవం గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విశిష్ట ఉత్సవమని పాల్గొన్న వారు తెలిపారు.



## బివిఆర్ఐటి లో ఉల్లాసంగా అథినీస్ వేడుకలు



**నర్సాపూర్ (జనంసాక్షి)** : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో గురువారం ఉల్లాసంగా అథినీస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే మాట్లాడుతూ నిత్యం చదువుతో కుస్తీ పడకుండా ఉల్లాసంగా మానసికంగా విద్యార్థుల సంతోషం కోసం తమ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి సంవత్సరం ఖర్చులతో సంబంధం లేకుండా విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు సంస్కృతిక వేడుకల కోసం వివిధ సింగర్లు సినీ డైరెక్టర్లు మ్యూజిక్ డైరెక్టర్లు పాల్గొని విద్యార్థుల నృత్య సంబంధమైన మానసిక ఉల్లాసన కోసం ఉత్తేజ పరచడం జరిగిందని ఆయన అన్నారు ఈ వేడుకలకు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందని అథినిస్ వేడుకలు విజయవంతంగా ముగిసిందని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ కళాశాల మేనేజర్ బాపిరాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో ఘనంగా హనుమాన్ శోభయాత్ర



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 02 (జనం సాక్షి) :** వీర హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ హనుమాన్ భారీ విగ్రహం హనుమాన్ శోభాయాత్రను భారీ ర్యాలీతో సంగారెడ్డి చౌరస్తా బైపాస్ రోడ్డు మీదిగా వైకుంఠపురం వరకు హనుమాన్ శోభాయాత్ర కొనసాగింది హనుమాన్ జయంతి శోభాయాత్రలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు మధ్య కొనసాగిన ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## తారకరామనగర్ కాలనీలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

**మెదక్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** మెదక్ పట్టణ ములోని నాలుగు వార్డు (తారకరామా నగర్ కాలనీ ) వార్డు సభ మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ (అందెశ్రీ) గారి గీతలపనాతో ఉదయం 10 గంటల నుండి ప్రారంభించుకోవడం జరిగింది .వార్డు సభ్యులు పెద్దలు యువత మహిళలు అందరూ వచ్చి తమ తమ సమస్యలు ఆసరా పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు , స్థలాల కేటాయింపు , ఉచిత విద్యుత్, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై లిఖిత పూర్వకంగా రాసి వార్డు ఆఫీసర్ సమర్పించడం జరిగింది. అందుకు వారు సానుకూలంగా స్పందించి.. మీరు ఇచ్చిన అర్జీలపై త్వరలో మున్సిపల్ నుండి సర్వే టీం వచ్చి అర్హులను ఎంపిక చేస్తామని హామీ ఇవ్వడం ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ స్వరూప కాలనీ పెద్దలు నర్సింహాలు చంద్రయ్య కిష్టయ్య, బ్రాహ్మయ్య శివ కుమార్, శ్రీనివాస్, ఇనియత్ సాయి తరుణ్,లీట్టు,అస్లాం, సుఫీ సూచిందర్ కిషోర్ అంగన్వాడీ టీచర్ ఆశావర్కర్ రేషన్ డీలర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మాడాపూర్‌లో మద్యపాన నిషేధం

**నర్సాపూర్ (జనంసాక్షి) :** నర్సాపూర్ మండల పరిధిలోని మాడాపూర్ గ్రామపంచాయతీ ప్రగతి ప్రణాళిక 99 రోజు కార్యచరణలో భాగంగా గురువారం మాడాపూర్ లో గ్రామసభ నిర్వహించడం జరిగింది వ్యవసాయ శాఖ ఏఈఓరుతు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు ప్రజలందరికీ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ రవి మాట్లాడుతూ రోడ్డుపై చెత్త వేస్తే 5000 /రూపాయలు జరిమానా విధించాలని తీర్మానం చేయడం జరిగిందని అన్నారు గ్రామ కంఠంలోని భూమి స్వాధీనం చేసుకుని



గ్రామపంచాయతీ పరిధిలోని తీసుకోవడానికి తీర్మానం చేయడం జరిగిందని అన్నారు మాడాపూర్ గ్రామపంచాయతీలో మద్యపాన నిషేధం అమలు చేయాలని తీర్మానం చేయడం జరిగిందని ఒకవేళ అమ్మితే వారికి 51,000 /జరిమానా నిర్ణయించడం జరిగిందని అన్నారు ఈ తీర్మానాలు గ్రామపంచాయతీ ప్రజల సమక్షంలో నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత రాములు నాయక్ వార్డు సభ్యులు వసంత భాస్కర్ జగన్ చంద్రయ్య సువాలీ అమర్ సింగ్ అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నాడు ప్రియుడు నేడు ప్రియురాలు ఆత్మహత్య

### క్షణికావేశం ప్రాణాలు గాల్లో
### సిద్దిపేట జిల్లా ముస్త్యాలలో దారుణం





**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 02 :** ప్రేమికులిద్దరూ ఒకరిపై ఒకరు గాఢంగా ప్రేమించుకిని పెళ్లి చేసుకున్నారు. కుటుంబం దాంపత్య జీవితం సాఫీగా సాగింది. కానీ ఏమి జరిగిందో ఏదో కానీ ప్రేమ వివాహానికి ఒప్పుకోకపోవడంతో భార్య భర్తలు ఇద్దరూ దూరమయ్యారు. భర్త చనిపోయిన కొద్ది రోజుల్లోనే భార్య చనిపోవడం చర్చనీయాంశంగా మారింది. భర్త మరణాన్ని తట్టుకోలేక భార్య ఆత్మహత్యకు పాల్పడటంతో చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో విషాదం నెలకొంది. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన అనుముల రాకేష్‌రెడ్డి, తరిగొప్పుల హారిక ఇద్దరు ప్రేమించుకున్నారు. కులాలు వేరు కావడంతో కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడన్ని దృష్టిలో పెట్టుకొని ఇరు కుంటుబాలకు తెలియకుండా రహస్యంగా వివాహం చేసుకున్నారు. కొద్ది రోజులు అలా సాఫీగా సాగుతున్న తరుణంలో కులాలు వేరు కావడం, వివాహ విషయం ప్రియుడి తల్లిదండ్రులకు తెలియడంతో అబ్బాయిని వారి ఇంటికి బలవంతంగా తీసుకెళ్లారు. ప్రేమించిన ప్రియుడు ఎక్కడ దూరమవుతాడో అనే బాధలో హారిక ఆత్మహత్య ప్రయత్నం చేసింది. కోలుకున్న అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ప్రియుడి తల్లిదండ్రులను పిలిచి స్థానిక పోలీసులు మాట్లాడారు. కొద్ది రోజులు సమయం ఇస్తే పెద్దల సమక్షంలో పెళ్లి చేస్తామని మాట ఇవ్వడంతో అందుకు ఇరు కుటుంబాలు అంగీకరించారు. అయితే ఈ ఒప్పందం జరిగిన కొద్ది రోజులలోనే కుటుంబంలో జరిగిన గొడవలతో కొద్దిరోజుల క్రితం రాకేష్‌రెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మూడు రోజుల క్రితం మృతి చెందాడు. భర్త మరణాన్ని తట్టుకోలేని హరిక గురువారం నర్మెట మండలంలోని అమ్మమ్మ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ముస్త్యాల గ్రామంలో విషాద చేయలీ అలుముకున్నాయి.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు యువతకు ఆదర్శం

### అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** కలం, సామాజిక సమానత్వం, న్యాయం కోసం పోరాడిన వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతివేడుకల్లో అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అణచివేతకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మంగా రమేష్ గౌడ్, రేణుక ఎల్లమ్మ ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ విధ్యాధర్ గౌడ్, సంఘ నాయకులు నర్సింహులు గౌడ్, సురేందర్ గౌడ్, నాగరాజు గౌడ్, యాదగిరి గౌడ్, శంకర్ గౌడ్, కుమార్ గౌడ్ సహాయ వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్,లవన్, భాను ప్రకాష్,ఆరీఫ్, నర్సింహులు,సిద్దరాములు, తదితరులు పాల్గొన్నారు.

## పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలి

### మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు
### హనుమాన్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు
### హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు హనుమాన్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తి భావాన్ని చాటారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు రామభక్త హనుమా ,జై హనుమాన్ జై జై హనుమాన్ అనే నినాదాలతో మెదక్ పట్టణ పురవీధులు హనుమాన్ భక్తుల భక్తి పారవశ్యంతో మారుమోగాయి. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. హనుమాన్ జయంతి అంటే మనసుకు, శరీరానికి శక్తి, ధైర్యం, నిబద్ధతను ఇచ్చే పర్వదినం అని అభివర్ణించారు.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే గుణానికి ఆంజనేయుడే నిదర్శనం. అని అన్నారు. హనుమాన్ జయంతిని అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, ప్రజా ప్రతినిధులు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ ద్వారా ఇసుక అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

### తహసీల్దార్ చంద్ర శేఖర్



**కోహెడ ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అరికట్టుటకు ప్రతిష్టాత్మకంగా రూపొందించినటువంటి మన ఇసుక వాహనం అనే ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని కోహెడ తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. దీని ద్వారా ప్రజలందరూ కూడా ఇంటి నిర్మాణానికి, ఇందిరమ్మ ఇండ్లకు అలాగే ప్రభుత్వ పనులకు ఇట్టి ఆన్లైన్ విధానంలోనే ప్రభుత్వం నిర్దేశించిన ధరకు ఇసుక బుకింగ్ చేసుకొని తరలించుకోవచ్చునని ఎవరైనా అక్రమంగా,ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ హెచ్చరించారు. మండల ప్రజలు అందరు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన అన్నారు.

## కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది వ్యక్తి మృతి

**పుల్కల్, ఏప్రిల్ 2 ( జనం సాక్షి ):** కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం అదే గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల పాండరి(40) మనస్థాపానికి గురై గ్రామ సమీపంలో ఉన్న నర్సరీ వద్ద చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడన్నారు.బుధవారం రాత్రి 10:30 సమయంలో బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి వచ్చి పడుకున్నాడు.గురువారం ఉదయం 6:30 ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు.మృతుడి భార్య బాలమణి పలుమార్లు ఫోన్ చేసిన ఫోన్ స్విచాఫ్ వచ్చిందన్నారు. అదే గ్రామానికి చెందిన గంగా గౌడ్ 7 ఏడు గంటల సమయంలో మీ భర్త పాండరి నర్సరీ సమీపంలో వేప చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడని తెలిపాడన్నారు. దీంతో అక్కడికి వెళ్లి చూడగా నా భర్త పాండరీ అని తెలిసింది. గత సంవత్సరం నుండి మా ఇంట్లో ఒక రూము పంపకం విషయంలో గొడవలు జరుగుచున్నవి. మృతుడి అన్న కిషన్, అతని ఇద్దరు కుమారులు, తల్లి బెదిరింపులకు గురి చేయడంతోనే నా భర్త మనస్థాపానికి గురై ఉరి వేసుకుని మృతి చెందాడన్నారు. నా భర్త మరణానికి కారణమైన ఆ నలుగురిపై చర్య తీసుకుని మాకు న్యాయం చేయాలని మృతుడి భార్య బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై విశ్వజన్ విలేకరులతో తెలిపారు.